ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
బుధవారం 22 అక్టోబరు 2025





పోలీసు వీరులను స్మరించుకోవాలి

అమరవీరుల సంస్మరణ దినంలో కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట లీగల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సంఘ విద్రోహశక్తులను అంతమొందించే క్రమంలో అశువులు బాసి వీర మరణం పొందిన పోలీసు వీరులను ప్రతీఒక్కరూ స్మరించుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజం కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసు వీరులను గౌరవించే పవిత్రమైన రోజు ఇదన్నారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలను ప్రభుత్వం పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ సరిహద్దుల్లో సైనికులు, దేశంలో పోలీసులు నిరంతర కృషి వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారన్నారు. తమకు రక్షణగా ఉంటున్న పోలీసులకు ప్రజలు కూడా అండగా ఉండాలన్నారు. ఎస్పీకృష్ణారావు మాట్లాడుతూ సమాజానికి పోలీసు సేవలు అనిర్వచనీయమన్నారు. సంఘ విద్రోహశక్తులను అణచివేసే క్రమంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి స్ఫూర్తి వెలకట్టలేనిదన్నారు. జిల్లాలో వీరమరణం పొందిన ఎస్ఐ, ఎనిమిది పోలీసు కుటుంబ సభ్యులను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీలు సంతోష్, సత్తిరాజు, డీఎస్పీలు హనుమంతరావు, వెంకటరమణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



అమరవీరుల కుటుంబాలను సత్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

హెల్త్.. వెల్త్.. హ్యాపీనే లక్ష్యం

పోలీసుల గౌరవం పెంచుతాను

- పోలీసులది ఉద్యోగం కాదు నిస్వార్థ సేవ
- అమరవీరుల సంస్మరణ దినంలో సీఎం చంద్రబాబు
- మంగళగిరి బెటాలియన్‌లో అట్టహాసంగా కార్యక్రమాలు

మంగళగిరి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): హెల్త్, వెల్త్, హ్యాపీనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ గ్రౌండులో మంగళవారం అట్టహాసంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా తొలుత ముఖ్యమంత్రి పోలీసు మృతవీరుల స్మారక స్థూపానికి నివాళులను అర్పించారు. ఆ తర్వాత పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించి, అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని హోంమంత్రి వంగలపూడి అనిత, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్, శాంతిభద్రతల విభాగం అడిషనల్ డీజీ మధుసూదనరెడ్డిలతో ముఖ్యమంత్రి కలిసి సందర్శించారు. బెటాలియన్‌కు వచ్చిన సీఎం చంద్రబాబుకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎస్పీ వకుల్‌జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్‌బాబు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో పోలీసులను ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తూ ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న పోలీసులంటే తనకెప్పుడు గౌరవమేనని చెప్పారు. పోలీసుల గౌరవాన్ని పెంచడంతోపాటు వారి కుటుంబాల సంక్షేమ బాధ్యతలను తమ ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. పోలీసుల త్యాగాలను, బలి దానాలను జాతి గుర్తుంచుకుంటూ వారి నుంచి స్ఫూర్తిని పొందుతుందని చెప్పారు. పోలీసులు చేసేది ఉద్యోగం అనేకన్నా నిస్వార్థ సేవ అనడం సరైనదని చంద్రబాబు చెప్పారు. ఏపీ పోలీసు అంటే ఓ బ్రాండ్ అని, దానికి మరింత వన్నె తెచ్చేలా పనిచేయాలని కోరారు. ప్రస్తుత తరుణంలో పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక సేవలో మానవత్వాన్ని చూపుతూనే అక్రమార్కులు, తప్పుడుపనులు చేసేవారి విషయంలో పోలీసు అంటేనే భయం కలిగేలా కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. సైబర్ నేరాలకు పాల్పడాలంటే భయపడేలా పోలీసులు సాంకేతికతలో అప్‌డేట్ అవుతుండాలన్నారు.


అమర వీరులకు నివాళులర్పిస్తున్న సీఎం చంద్రబాబు

దీపావళి.. ఆనందకేళి

- వెలుగులతో నిండిన పండుగ
- టపాకాయలు కాల్చి చిన్నాపెద్ద సంబరం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

జిల్లాలో సోమవారం దీపావళి పండుగను ప్రజలు అట్టహాసంగా జరుపుకున్నారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా దీపావళిని ఓ వేడుకగా నిర్వహించుకున్నారు. మహిళలు దీపాలు, పూలతో సుందరంగా అలంకరించగా లోగిళ్లు వెలుగులు విరజిమ్మాయి. చిన్నారులు ఉదయం నుంచే టపాకాయలు కాలుస్తూ సందడి చేశారు. రంగు రంగుల బాణసంచా వెలుగులతో పట్టణాలు, పల్లెలు నిండిపోయాయి. బాణసంచా వెలుగులు కనువిందు చేశాయి. జిల్లా అంతటా దీపావళి శోభ సంతరించుకుంది. టపాసుల మోతలతో వీధులు హోరెత్తిపోయాయి. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ టపాకాయలు పేలుస్తూ ఆనందంలో మునిగితేలారు. దీపావళి సందర్భంగా ఇంటింటా.. వ్యాపార సంస్థల్లో లక్ష్మీ పూజలు ఘనంగా జరిగాయి. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గృహాలు, వ్యాపార సంస్థలు రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. జిల్లాలో ఎక్కడా ప్రమాద ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, ఆనందోత్సాహాల నడుమ దీపావళి పర్వదినం ముగిసింది.


విద్యుత్ వెలుగుల్లో ఆలయ గోపురం

నేటి నుంచి కార్తీక మాసం

అమరేశ్వరాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

అమరావతి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బుధవారం నుంచి ప్రారంభం కానున్న కార్తీకమాసం పురస్కరించుకుని ప్రథమ ఆరామమైన అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నదీతీరం, ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలను వెలిగించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరానున్నారు. ఈ క్రమంలో భక్తులు ఎటువంటి ఇబ్బం దులు పడకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. క్యూలను ఏర్పాటు చేసి ఎండ నుంచి రక్షణకు ఆలయ ప్రాంగణంలో షామియానాలు ఏర్పాటు చేశారు. స్నానఘాట్ వద్ద మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలికంగా షెడ్లు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన గాలిగోపురంతో పాటు ఉపాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

గర్భిణులకు.. ఆర్థిక అండ

మాతృత్వ వందనం ద్వారా రూ.5000 • వివరాలు నమోదు చేస్తున్న అంగన్‌వాడీలు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గర్భిణుల ప్రసవ ఖర్చులు, పోషణకు సంబంధించి ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన అండగా నిలుస్తోంది. ఈ పథకంలో అర్హులైన లబ్ధిదారులు పేర్లు నమోదు చేసుకుంటే వారికి మొదటి కాన్పులో రూ.5000, రెండో కాన్పులో ఆడబిడ్డ పుడితే రూ.6000 అందిస్తారు. ఈ మొత్తాన్ని రెండు దఫాలుగా అందిస్తారు. ప్రసవ సమయంలో, బాలింతగా ఉన్నప్పుడు మహిళలు వైద్యం, ఆహారానికి సంబంధించి ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం లబ్ధి కొరకు గర్భిణుల పేర్లను అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదు చేస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో కాంతకుమారి తెలిపారు. అంగన్ వాడీ కార్యకర్త లాగిన్ నుంచి పర్యవేక్షకురాలు లాగిన్‌కు వివరాలు పంపిస్తారు. అక్కడ ఏమైనా మార్పులుంటే సరి చేసుకుని ప్రాజెక్టు అధికారికి చేరవేస్తారు. జిల్లా అధికారులకు సమాచారం వెళ్ళిన తర్వాత పరిశీలించి నగదు పంపిణీకి చర్యలు తీసుకుంటారు.


ములకలూరులో వివరాలు సేకరిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక యాత్ర బస్సులు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా పల్నాడు జిల్లా ఆర్టీసీ ద్వారా భక్తుల సౌకర్యార్థం పంచారామాలు, మహానంది, యాగంటి, శ్రీశైలంతో పాటు ఇతర ప్రముఖ శైవక్షేత్రాలకు ప్రత్యేక యాత్ర బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామని జిల్లా ప్రజా రవాణా అధికారి టి.అజితా కుమారి మంగళవారం తెలిపారు. జిల్లా పరిధిలోని ఆరు డిపోల నుంచి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ప్రతి ఆదివారం బస్సులు డిపోల నుంచి బయలుదేరి వెళతాయని చెప్పారు. భక్తులు సమీప బస్‌స్టేషన్లలో రిజర్వేషన్ సౌకర్యం పొందవచ్చని అన్నారు. కార్తీక పౌర్ణమినాడు అరుణాచలం క్షేత్ర దర్శనానికి, కాణిపాకం, అలివేలు మంగాపురం, శ్రీకాళహస్తి, శ్రీనగర్ గోల్డెన్ టెంపుల్ (కంచి), శబరిమల యాత్రికుల కోసం అందుబాటు ధరలలో స్పెషల్ హైర్ పద్ధతిన బస్సులు ఏర్పాటు చేస్తామని అజితా కుమారి తెలియజేశారు.

నిర్లక్ష్యం నోటీసులు

- పింఛన్ల పంపిణీలో అలసత్వంపై చర్యలు
- సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వం కన్నెర్ర
- మూడు జిల్లాల్లో 153 మందికి షోకాజ్ నోటీసులు

గుంటూరు సిటీ, అక్టోబరు 21 (ఆంధ్ర జ్యోతి): ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. ఒకటో తేదీన ఉదయాన్నే, ఆ రోజు సెలవు అయితే ముందు రోజునే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్ మొత్తం అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ పంపిణీ బాధ్యత సచివాలయ ఉద్యోగులది. అయితే కొందరు ఉద్యోగులు ఇది తమ పని కాదని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అధికారులు ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేసినా పలువురు పట్టించుకోకుండా తమ ధోరణిని వీడటంలేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం విధుల్లో నిర్లక్ష్యంపై కన్నెర్ర చేసింది. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై చర్యలకు సిద్ధమైంది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల రాష్ట్ర డైరెక్టర్ నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నెల 1న ఉదయం 7 గంటలకు పెన్షన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించని వారితో పాటు, లబ్ధిదారులను కార్యాలయానికి పిలిపించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ లెక్కన గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి 153 మంది ఉద్యోగులపై చర్యలకు రంగం సిద్ధం చేశారు.

బహిష్కరించామని చెప్పారు..

తమ డిమాండ్ల పరిష్కారం కోసం సచివాలయ ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే పెన్షన్స్ పంపిణీ కార్యక్రమం మాత్రం యథావిధిగా నిర్వహించాలని నిర్ణయించారు. కొన్ని ఉద్యోగ సంఘాలు మాత్రం పెన్షన్లు పంపిణీ నిలుపుదల చేస్తే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావచ్చని చెప్పింది. ఈ సంఘాల నేతల ఉచ్చులో కొందరు సచివాలయ ఉద్యోగులు చిక్కుకున్నారు. పింఛన్ల పంపిణీ సాఫీగా జరగాలని అధికారులు హెచ్చరిక జారీ చేసినా పట్టించుకోలేదు. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం సహా పలు ప్రాంతాల్లో కార్యాలయం వద్దకు వచ్చి పెన్షన్లు తీసుకోవాలని మైకుల్లో ప్రచారం చేయించారు. ఇలాంటి వ్యవహారాలు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. దీంతో బాధ్యులైన ఉద్యోగులపై చర్యలకు ఆదేశించింది.



పల్నాడు జిల్లాలో అత్యధికం..

అక్టోబరు నెలకు సంబంధించి పెన్షన్ల కార్యక్రమంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగులు రాష్ట్రంలో పల్నాడు జిల్లాలో అత్యధికంగా ఉన్నారు. పల్నాడు జిలాలో 79 మంది, గుంటూరు జిల్లాలో 57 మంది, బాపట్ల జిల్లాలో 17 మంది పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఆయా ఉద్యోగులకు ఆదేశాలు అందాయి. దీంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు.

రబీ ప్రణాళిక.. సిద్ధం

- సాగు లక్ష్యం 2.20 లక్షల ఎకరాలు
- ఎరువుల అంచనా 2.57 లక్షల టన్నులు
- నీటి సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు
- ప్రభుత్వానికి నివేదిక అందజేసిన అధికారులు



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఖరీఫ్‌లో అంచనాలకు మించి పంటలు సాగవగా రబీకి సంబంధించి వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 1,38,276 ఎకరాలు కాగా రబీలో 2,20,250 ఎకరాల్లో సాగవుతుందని ఇందుకు 2,57,144 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉండనున్నదని అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు రూపొందించిన ప్రణాళికను ప్రభుత్వానికి అందజేశారు. ఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తారనే దానిపై అంచనా వేసింది. ఇందుకు సంబంధించి అధికారులు గత ఏడాది రబీలో అంచనాలు, అనంతరం వాస్తవ సాగును పరిగణనలోకి తీసుకున్నారు. ప్రస్తుత ఖరీఫ్ పంటల స్థితిని మేళవించి ప్రణాళికను రూపొం దించారు. మూడు రోజుల క్రితం జరిగిన వ్యవసాయశాఖ సమీక్షలో సాగుపై చర్చ జరిగింది. 2.20 లక్షల ఎకరాల్లో పంటలు సాగ వుతాయని, 2.57 లక్షల టన్నుల ఎరువులు అవసరం ఉంటుందని అంచనా వేశారు. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద వరి సాగవనున్నట్లు అధికారులు అంచనా. మొక్కజొన్న, శనగ పంటలు విస్తృతంగా సాగు చేస్తారని భావిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తుండటం, సాగర్ జలాశయం నుంచి కుడి కాల్వకు పుష్కలంగా నీటి సరఫరా వంటి అనుకూల వాతావరణం రబీకి కలిసి రానున్నట్లు అధికారుల భావన. ఖరీఫ్‌లో యూరియా సమస్యలు నెలకొన్న నేపథ్యంలో రబీకి ముందస్తుగా అంచనాలు రూపొందించి అందుబాటులో ఉంచాలని అధికారులు నిర్ణయించారు. రబీ పంట చేతికి వచ్చే వరకు నీటి సరఫరా చేసే దిశగా ముందస్తు చర్య లు తీసుకుంటున్నారు. పొగాకు సాగు ని షేధం నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా శనగ, మొక్కజొన్నసాగును ప్రోత్సహించనున్నారు.

విత్తన అవసరం అంచనా..

విత్తనం	క్వింటాళ్లలో
వరి	14,250
శనగ	10,200
మొక్కజొన్న	4,000
కంది	1,100
మినుము	450
పెసర	100

పంటల విస్తీర్ణం అంచనా ఎకరాల్లో..

పంటలు	సాధారణ విస్తీర్ణం	సాగు అంచనా
వరి	56,963	71,250
శనగ	28,630	63,750
మొక్కజొన్న	27,065	50,000
కంది	7,510	13,750
మినుము	4,795	5,750
పెసర	1,178	1,250
ఇతర పంటలు	12,135	14,500

ఎరువుల అవసరం అంచనా

ఎరువు	మెట్రిక్ టన్నుల్లో
యూరియా	85,985
డీఏపీ	27,615
కాంప్లెక్స్	1,30,494
ఎంవోపీ	3,220
ఎస్ఎస్‌పీ	3,299
ఎఎస్	6,531

ఫ్యాషన్

ధగధగలాడే బంగారం డ్రస్



బంగారంతో ఆభరణాలతో పాటు దుస్తులూ రూపొందుతూ ఉంటాయి. తాజాగా దుబాయ్‌కు చెందిన అల్ రొమోజాన్ ఆభరణాల బ్రాండ్... పది కిలోల బంగారంతో తొమ్మిదిన్నర కోట్ల ఖరీదైన 'దుబాయ్ డ్రస్'ను రూపొందించింది. ఇలాంటి బంగారం దుస్తుల స్ఫూర్తితో ట్రెండ్‌గా మారిపోతున్న గోల్డెన్ డ్రస్సుల మీద ఓ లుక్కేద్దామా...

9.5 కోట్ల డ్రస్

విలాసాలకూ, సంపదకూ పేరు పొందిన దుబాయ్ తాజాగా 21 క్యారెట్ల మేలిమి బంగారంతో తొమ్మిదిన్నర కోట్ల రూపాయల విలువైన బంగారం డ్రస్‌ను రూపొందించి, గిన్నిస్ రికార్డు నెలకొల్పింది. పది కిలోల బరువున్న ఈ డ్రస్ ప్రపంచంలోనే అత్యంత బరువైన, విలువైన డ్రస్‌గా పేరు తెచ్చుకుంది. ఒక బంగారు కిరీటం, నెక్లెస్, నడుముకు తగిలించుకునే హియార్ అనే ఆభరణం లాంటి అదనపు హంగులు కూడా ఈ డ్రస్‌కు తోడవడం విశేషం. ఎమిరాటి సంస్కృతిని ప్రతిబింబించేలా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చరిత్ర, వారసత్వాలకు అద్దం పడుతూ చక్కని పనితనంతో, ఆకృతులతో ఈ డ్రస్‌ను ఎంతో కళాత్మకంగా రూపొందించారు.



బంగారం ప్రియులను అలరించేలా...

ఈ దుస్తులకు తగ్గట్టుగా రూపొందించిన బంగారం టియారా 398 గ్రాముల బరువుంటే, నెక్లెస్ ఏకంగా 8,810 గ్రాముల బరువుంది. ఇయర్ రింగ్స్ 134 గ్రాముల బరువున్నాయి. ఇలాంటి అత్యంత బరువైన, విలువైన బంగారం డ్రస్ రూపకల్పన... ప్రపంచ నాయకత్వాన్ని చాటుకోవాలనే యుఎఇ ఆశయం ప్రతిబింబించడంతో పాటు దుబాయ్ నగరం... బంగారు ఆభరణాల ప్రియుల ప్రధాన గమ్య స్థానంగా ప్రత్యేక గుర్తింపును కూడా పొందగలిగింది. షార్జాలో జరిగిన 56వ మధ్యప్రాచ్య వాచ్ అండ్ జ్యువెలరీ ప్రదర్శనలో భాగంగా పలు ఆభరణాల కంపెనీలు తమ ఆసక్తికరమైన ఉత్పత్తు లను ప్రదర్శించాయి. 500మందికి పైగా స్థానిక, అంతర్జాతీయ ప్రదర్శనకారులు పాల్గొనగా, ప్రపంచవ్యాప్తంగా 1800 మంది డిజైనర్లు, వర్తకులు వారి ఉత్పత్తులు ప్రదర్శించారు. వీటిలో దుబాయ్ డ్రస్‌తో పాటు మూడున్నర కోట్ల రూపాయల విలువైన గోల్డ్ ప్లేటెడ్ సైకిల్ కూడా ఉండడం చెప్పుకోదగిన విశేషం!



వినూత్నం

ప్రతి ఒక్కరిలో రహస్య నైపుణ్యాలు దాగి ఉంటాయి. వాటిని కనిపెట్టి మెరుగులు దిద్ది, ప్రతిభను చాటుకునే సామర్థ్యం కొందరికే ఉంటుంది. కేరళకు చెందిన బీట్ ఆఫీసర్, బిస్మి విల్స్ కథే ఇందుకు ఉదాహరణ. అటవీ శాఖలో వృత్తి బాధ్యతలకే పరిమితమైపోకుండా, తనలోని కెమెరా నైపుణ్యానికి మెరుగులు దిద్దుకుని, కేరళ అటవీ శాఖ ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణ ప్రయత్నాలకు నిదర్శనంగా మారిందామె. మరిన్ని వివరాలు...

అడవిలో ఫొటోగ్రాఫర్‌గా మారి..

తిరువనంతపురంలోని పరసాలకు చెందిన బిస్మి విల్స్. కేరళ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా ఎంపికైంది. పరీక్ష పాసై, ఉద్యోగానికి ఎంపికైంది కాబట్టి వృత్తిలో చేరాలనే ఆలోచనే తప్ప, వృత్తి పట్ల ఆమెకెలాంటి ఆసక్తి కలగలేదు. అయితే ఆమె పై అధికారి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రియ టి.జోసెఫ్ మాటలు బిస్మిని ప్రభావితం చేశాయి. వృత్తిలో పైకి ఎదగాలంటే, వృత్తి పట్ల నిబద్ధత కలిగి ఉండాలనీ, మక్కువ పెంచుకోవాలనీ ప్రియ... బిస్మికి హితబోధ చేసింది. ఆ మాటలు బిస్మి మనసులో నాటుకుపోయాయి. అప్పటి నుంచి అడవిలో గస్తీ సమయంలో పరిసరాలను ఆసక్తిగా గమనించడం మొదలుపెట్టింది.

చుట్టూరా అందమైన ప్రకృతి, ఆసక్తి కలిగించే వన్యప్రాణులు, వాటి ప్రవర్తనలు ఆమెను ఆకట్టుకోవడం మొదలుపెట్టాయి. వాటిని జ్ఞాపకాల్లో బంధించడంతో పాటు, అటవీ శాఖకు ఉపయోగపడేలా కెమెరాలో బంధిస్తే ప్రయోజనకరంగా ఉంటుందనే ఆలోచనతో ఒకడిఎస్ఎల్ఆర్ కెమెరా కొనుగోలు చేసింది బిస్మి. ఈ సందర్భం గురించి ప్రస్తావిస్తూ....'పంప ప్రాంతంలో విధులు నిర్వహించే సమయంలో అక్కడి చెట్ల ఆకులు నన్ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఫీల్డ్ డ్యూటీలో భాగం వేర్వేరు చెట్లను గుర్తు పెట్టుకోవడం కోసం వాటి ఆకులను



సేకరించడం మొదలుపెట్టాను. ఆ తర్వాత నా ఆసక్తి సీతాకోకచిలుకల మీదకు మళ్లింది. వేర్వేరు జాతుల డేటాను సేకరించడం కోసం ఒక యాప్‌ను కూడా ఫోన్లో డౌన్‌లోడ్ చేసుకున్నాను. అయితే చిన్న జాతుల మధ్య తేడాలను గుర్తించాలంటే వాటిని ఫొటోలు తీసుకోక తప్పదు. దాంతో నాది పాత ఫోన్ అవడంతో, ఒక డిజిటల్ కెమెరా కొనుక్కున్నాను" అంటూ తన కెమెరా ప్రయాణం తొలినాళ్ల గురించి వివరించింది బిస్మి.

నేర్పు, ఓర్పు అవసరం

పంప నుంచి వలక్కడువుకు బదిలీ అవడంతో బిస్మిలోని వన్యప్రాణుల ప్రేమికురాలు మేలుకొంది. "పంపకు భిన్నంగా వలక్కడువులో ఏనుగులు, సాంబార్ డీర్.. ఇతర జంతువులు కనిపిస్తూ ఉండేవి. ఫారెస్ట్ వాచర్, అనుభవమున్న వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ విష్ణు నాకు తోడయ్యాడు. దాంతో ఇద్దరం కలిసి వన్యప్రాణులను వెతుక్కుంటూ కొండల మీద తిరగడం మొదలుపెట్టాం. ఏనుగుల వాసనను పసిగట్టి, వాటికి 250 మీటర్ల దూరానికి చేరుకుని, అందమైన ఫొటోలు తీయడం మొదలుపెట్టాం. జంతువుల దృష్టిలో పడకుండా ఎలా నడుచుకోవాలో, వాటికి భంగం కలగకుండా ఫొటోలు ఎలా తీయాలో, గాలి వీచే దిశ ఆధారంగా, నా ఉనికిని జంతువులు పసిగట్టే వీలు లేకుండా ఫొటోలకు తగిన ప్రదేశాన్ని ఎలా ఎంచుకోవాలో అతను నాకు నేర్పించాడు.

ఆ మెలకువల మీద పట్టు పెరిగిన తర్వాత, ఎన్నో మరపురాని ఫొటోలను తీయగలిగాను. ఎలుగుబంటి మీద దాడి చేసే అడవి కుక్కను ఫొటోలో బంధించగలిగాను. మేత మేస్తూ, గొడవ పడుతూ, ప్రేమ ప్రదర్శించుకునే పాతిక ఏనుగుల మందను ఫొటోలు తీయగలిగాను. అయితే ఫొటోల కోసం నేను చేసే ప్రతి ప్రయత్నం ఫలిస్తుందనే నమ్మకం ఉండదు. గంపెడు ఆశతో వెళ్లి, నిరుత్సాహంతో వెనుతిరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. గంటల తరబడి ఎదురుచూసి, ఖాళీ చేతులతో తిరిగొచ్చిన రోజులూ లేకపోలేదు. వన్యప్రాణుల ఫొటోగ్రఫీకి ఎంతో నేర్పు, ఓర్పు అవసరం" అంటూ ఫొటోలు తీయడంలో ఎదుర్కొన్న శ్రమల గురించి వివరిస్తోంది బిస్మి.

పులిని ఫొటో తీయాలి

"నా అంతిమ లక్ష్యం పులిని ఫొటోలు తీయడం. చాలాసార్లు వాటిని అనుసరించినా, కెమెరాలో బంధించే అవకాశం ఇప్పటివరకూ రాలేదు. పులులు సిగ్గరులు. అవి మనుషులకు దూరంగా ఉంటాయి. అయినా ఏదో ఒకనాటికి పులిని కచ్చితంగా కెమెరాలో బంధిస్తాను' అంటున్న బిస్మి, ప్రకృతి, వన్యప్రాణుల పట్ల ప్రేమతో అటవీ శాఖలో చేరుతున్న మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతోందనీ, అయితే ఈ వృత్తిలోకి అడుగుపెట్టే ప్రతి ఒక్కరూ అడవులు, వన్యప్రాణుల పట్ల మక్కువను పెంచుకోవడం అవసరమని అంటోంది. ఆమె తీసిన ఫొటోలు కేరళ అటవీ శాఖ డాటా సేకరణకు ఎంతో బాగా ఉపయోగపడుతున్నాయి. బిస్మి ఫొటోల వల్ల, అడవిలో వన్యప్రాణుల జీవనశైలి, వాటి మధ్య వైవిధ్యాలను ఆధారాలతో సహా ప్రదర్శించగలిగే అవకాశం కూడా దక్కుతూ ఉండడం చెప్పుకోదగిన విశేషం .



ఈ మహిళా కారాగారం... బతుకుల్ని మార్చే ఆశ్రమం

వివిధ కారణాలతో ఖైదీలుగా శిక్ష అనుభవిస్తున్న వారి జీవితాల్లో మార్పు కోసం, సాధికారత కోసం కృషి చేస్తోంది రాజమహేంద్రవరం ప్రత్యేక మహిళా కారాగారం.
ఈ సెమీ ఓపెన్ ప్రిజన్‌లో, ఆశ్రమంలాంటి వాతావరణంలో మహిళా ఖైదీలు... పలు అంశాల్లో శిక్షణ పొందుతున్నారు.
కూరగాయల పెంపకం, పిండి వంటల తయారీ... ఇలా ఎన్నో మార్గాలతో జైలుకు ఆదాయాన్ని సమకూరుస్తూ, వేతనాలు సంపాదిస్తున్నారు.
జైలు నుంచి విడుదలయ్యాక సొంతకాళ్ల మీద నిలబడి, స్వయంసమృద్ధి సాధించడానికి పునాదులు వేసుకుంటున్నారు.



కృషితో నాస్తి దుర్భిక్షం... ఇది పెద్దలు చెప్పిన మంచి మాట. కృషితో మంచి మార్పు కూడా సాధ్యమేనని రాజమహేంద్రవరం ప్రత్యేక మహిళా కారాగారం అధికారులు రుజువు చేస్తున్నారు. మహిళా ఖైదీలకు చదువుతోపాటు పంటల సాగు, వంటల తయారీలో నైపుణ్యాలను అందించి, జైలు నుంచి వారు విడుదలయ్యాక... సొంత కాళ్ల మీద నిలబడేందుకు ఊతం ఇస్తున్నారు. దేశంలోని కొన్ని మహిళా కారాగారాల్లో ఓపెన్ ప్రిజన్ విధానం ప్రారంభమైనా, రకరకాల సమస్యలతో కొంత కాలానికే మూతపడ్డాయి. కానీ ఇక్కడ ఏడాదిన్నర నుంచి విజయవంతంగా అమలవుతోంది. ఆ జైలులోని మహిళా ఖైదీలు ఎన్నో రకాల పంటలు పండిస్తూ జైలుకు ఆదాయాన్ని సమకూర్చడంతో పాటు వేతనాల రూపంలో తామూ సంపాదించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప, రాజమహేంద్రవరంలో మాత్రమే ప్రత్యేక మహిళా కారాగారాలు ఉన్నాయి. రాజమహేంద్రవరంలోని కారాగారాన్ని ఆశ్రమం మాదిరిగా తీర్చిదిద్దారు. మహిళా ఖైదీల జీవన స్థితిగతులను మెరుగుపరచడం కోసం, శిక్ష పూర్తయ్యాక తక్కువ పెట్టుబడితో వ్యాపారం చేసుకొని జీవనోపాధి పొంపొందడం కోసం వారికి ఆసక్తి ఉన్న పనిలో తర్ఫీదు ఇస్తున్నారు. వారి నైపుణ్యాలను పదునుపెడుతున్నారు.

పూర్తి సేంద్రియంగా...

ఈ కారాగారంలో సెమీ ఓపెన్ ప్రిజన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. సాధారణంగా శిక్షపడిన, రిమాండ్ ఖైదీలను జైలు లోపల ఉంచుతారు. వాళ్లలో సత్ప్రవర్తనతో మెలిగే జీవిత ఖైదీలను జైలు ప్రాంగణంలో వివిధ అవసరాలకు వినియోగిస్తారు. ఇక్కడి ఓపెన్ ప్రిజన్ కోసం 27 మంది ఖైదీలను ఎంపిక చేశారు. వారిలో కొందరు విడుదల కాగా... ప్రస్తుతం 15 మంది ఉన్నారు. వీళ్లను వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. ఈ జైలుకు చెందిన అయిదు ఎకరాల భూమి పూర్వం చిట్టడవి మాదిరిగా ఉండేది. దాన్ని సాగుకు అనువుగా మలిచారు. సుమారు రూ.1.50 లక్షలతో డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆ భూమిలో అంజూర, షర్బత్ నిమ్మ, ఉసిరి, సీతాఫలం, వాటర్ యాపిల్, నారింజ, బత్తాయి, మామిడి, పనస, నిమ్మ, దానిమ్మ, కొబ్బరి, జామ తదితర పండ్ల మొక్కలను నాటారు. వంకాయ, బెండ, దోస, ఆనప, కాకర, గోరు చిక్కుడు, పందిరి చిక్కుడు, బీర, టమాట, దొండ లాంటి కూరగాయలతో పాటు ఆకు కూరలను జైలు సిబ్బంది పర్యవేక్షణలో మహిళా ఖైదీలు సాగు చేస్తున్నారు. వీరికి గతంలో ఎలాంటి వ్యవసాయ అనుభవం లేదు. ఉద్యానవన, అటవీ, వ్యవసాయ తదితర శాఖల సలహాలను పాటిస్తూ పూర్తి ప్రకృతి, సేంద్రీయ పద్ధతిలో పంటలను పండిస్తున్నారు. ట్రాక్టరు లాంటి యంత్రాలు లేకుండా సంప్రదాయ విధానాలను అనుసరిస్తూ... రోజుకు రూ.1500 వరకూ ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.



త్వరలో క్యాటరింగ్ సేవలు...

రాజమహేంద్రవరం మహిళా ప్రత్యేక కారాగారంలో కవర్ల తయారీ యూనిట్, బేకరీ యూనిట్, టైలరింగ్ యూనిట్ ఉన్నాయి. వీటిలో తయారు చేసే పదార్థాలు, వస్త్రాలు, వస్తువులను జైలు బయట విక్రయిస్తారు. అలాగే రాగి మాల్ట్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి జైలు బయట చేసే ఆకు కూరలు, కాయగూరల విక్రయాలు అరగంటలో పూర్తయిపోతాయి. బేకరీ యూనిట్‌లో నాణ్యమైన దినుసులు ఉపయోగించి... స్వీట్లు చాక్లెట్లు, ఉస్మానియా బిస్కట్లు, ఫ్రూట్‌కేక్, బ్రెడ్, వాము పకోడీ, కారప్పూస, జంతికలు, అటుకుల మిక్చర్, కార్న్ ఫ్లాక్స్ బూందీ, బెల్లం గవ్వలు లాంటివి తయారు చేసి బహిరంగ మార్కెట్ కంటే తక్కువకే విక్రయిస్తున్నారు. ఇవి నిల్వ ఉండడానికి, రుచి పెంచడానికి ఎలాంటి రసాయనాలు ఉపయోగించరు. పిండి వంటలు, బేకరీ ఐటమ్స్, టైలరింగ్, వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా రోజుకు రూ.5వేల వరకూ జైలుకు ఆదాయం సమకూరుతోంది. "ఇప్పటికే ఆర్డర్లపై పిండి వంటలు తయారుచేసి ఇస్తున్నాం. త్వరలో క్యాటరింగ్ సేవలు, స్వీట్ స్టాల్ కూడా ప్రారంభిస్తాం. ఈ ఖైదీలు జైలు నుంచి విడుదలైన తర్వాత బతుకుతెరువుకు ఇబ్బంది పడకుండా సమాజంలో గౌరవంగా జీవించాలనేదే మా ధ్యేయం. దీని వెనుక మా డీజీ, ఐజీ, డీఐజీల ప్రోత్సాహం చాలా ఉంది. మహిళా ఖైదీలతో వ్యవసాయం దిశగా అడుగులు వేయడంలో డీజీ హరీశ్ కుమార్ గుప్తా ఎంతో సహకరించారు. మా సిబ్బంది సహాయంతో మహిళా ఖైదీల జీవితాల్లో మెరుగైన మార్పులు రావడానికి కృషి చేస్తున్నాం" అంటున్నారు జైలు సూపరింటెండెంట్ వసంతకుమారి.



తారతమ్యాలు లేకుండా...

రాజమహేంద్రవరం ప్రత్యేక మహిళా కారాగారంలో తారతమ్యాలకు తావు ఉండదు. ఏ పండుగ వచ్చినా అందరూ కలసిమెలసి చేసుకుంటారు. జైలు అధికారులు, సిబ్బంది కూడా భాగస్వాములవుతారు. ఎవరి ప్రార్థనాలయాలు వారికి ఉన్నాయి. రోజూ ఉదయం యోగాతో ఖైదీలు తమ కార్యక్రమాలు ప్రారంభిస్తారు. తర్వాత కాసేపు ఇష్ట దైవారాధన చేసి, దైనందిన పనుల్లో నిమగ్నమవుతారు. వంటశాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుతారు. జైలు ఆవరణలో ఎటు చూసినా పచ్చదనం, అందమైన రంగవల్లులు కనువిందు చేస్తాయి. ఈ ప్రాంగణంలో ఆరు పడకల ఆసుపత్రి ఉంది. వైద్యులు నిరంతరాయంగా అందుబాటులో ఉంటారు. డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పీజీ కోర్సులు చదివే సౌలభ్యం ఉంది. అధికారుల ప్రోత్సాహంతో 2008 నుంచీ ఇప్పటి వరకూ 32 మంది డిగ్రీ, ఇద్దరు పీజీ పూర్తి చేశారు. 2021-2024లో డిగ్రీ పూర్తి చేసిన డి.నాగరాజకుమారి బంగారు పతకం సాధించారు. ఈ కారాగారంలో అయిదు వేల పుస్తకాల గ్రంథాలయం కూడా ఉంది.

• పి.రమేశ్ నాగేంద్ర

వంటింటి వ్యర్థాలే బలం..!

మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి ఎరువులు అత్యవసరం. రసాయన ఎరువులకు బదులు వంటింటి వ్యర్థాలను ఉపయోగిస్తే మొక్కలు మరింత ఆరోగ్యంగా ఉంటాయి. వంటింటి వ్యర్థాలను సేంద్రీయ ఎరువులుగా ఎలా వాడాలో తెలుసుకుందాం...

- కోడిగుడ్డు పెంకుల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది మొక్క పెరుగుదలకు తోడ్పడడమే కాకుండా పూలు, కాయలు అధికంగా ఉత్పత్తి కావడానికి దోహదం చేస్తుంది. కోడిగుడ్డు పెంకులను మెత్తగా పొడి చేయాలి. మొక్కల మొదళ్లలో కొద్దిగా తవ్వి, వేర్ల చుట్టూ ఈ పొడిని చల్లాలి. తరువాత యథావిధిగా మట్టిని పరచి కొన్ని నీళ్లు చిలకరించాలి. గుడ్డు పెంకుల పొడిని నీళ్లలో కలిపి రోజూ మొక్కల మొదళ్లలో పోసినా ప్రయోజనం కనిపిస్తుంది.





- అరటి పండు తొక్కలో అధికంగా ఉండే పొటాషియం, భాస్వరం లాంటి మూలకాలు.. పూల ఉత్పత్తిని పెంచుతాయి. అరటి తొక్కలను చిన్న చిన్న ముక్కలుగా చేసి ఒక ప్లాస్టిక్ బాటిల్‌లో వేయాలి. నిండా నీళ్లు పోసి మూతపెట్టి మూడు రోజులు అలాగే ఉంచాలి. తరువాత ఈ నీటిని మొక్కల మొదళ్లలో పోస్తే పువ్వులు గుత్తులు గుత్తులుగా వస్తాయి.
- ఆకు కూరల కాడలు, కూరగాయల వ్యర్థాలు.. సహజ ఎరువులుగా పనిచేస్తాయి. వీటిని మట్టిలో కలిపి మొక్కల మొదళ్లలో చల్లవచ్చు. లేదంటే మొక్కల మొదళ్లలో, చుట్టూరా కొద్దిగా తవ్వి వీటిని వేసి పైన మట్టితో కప్పవచ్చు.



- వాడేసిన టీ పొడిలో కొన్ని నీళ్లు పోసి వడకట్టాలి. ఈ పొడిని గట్టిగా పిండి కాగితం మీద వేసి బాగా ఆరబెట్టాలి. తరువాత ఈ పొడిని వారానికి ఒకసారి కొద్దికొద్దిగా తీసుకుంటూ మొక్కల మొదళ్లలో చల్లాలి. ఇలా చేయడం వల్ల పచ్చని ఆకులతో మొక్కలు ఏపుగా పెరుగుతాయి.

పిల్లల విషయంలో జాగ్రత్త..!

నేటి తరం తల్లిదండ్రులు తమ పిల్లలపై రకరకాల ఆశలు పెట్టుకుంటున్నారు. వాటిని సాధించి తీరాలంటూ పిల్లలపై ఒత్తిడి పెంచుతున్నారు. దీని వల్ల పిల్లల మానసిక స్థితి ప్రభావితమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలను పెంచే క్రమంలో తల్లిదండ్రులు ఏ జాగ్రత్తలు పాటించాలో తెలుసుకుందాం...



- పిల్లలందరి శక్తి సామర్థ్యాలు, ఆలోచన తీరు ఒకేరకంగా ఉండవు. కాబట్టి పిల్లలను ఇతరులతో పోల్చకుండా వారి నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి. అవసరమైన శిక్షణ ఇప్పించాలి.
- క్రమశిక్షణ పేరుతో పిల్లలకు కఠినమైన ఆంక్షలు పెట్టకూడదు. కేవలం చదువుకు మాత్రమే ప్రాముఖ్యమిస్తే పిల్లలు ఆటపాటల్లో రాణించలేరు. అంతేకాదు వాళ్లకు.. ఇతరులతో మాట్లాడే నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, పోటీ తత్వం అలవడవు.
- పిల్లలు ఏవైనా పొరబాట్లు చేస్తే వారిపై కోపం చూపించకూడదు. సామరస్యంగా వ్యవహరించి మంచి, చెడుల తారతమ్యాన్ని వివరించాలి.
- పరీక్షల్లో మార్కులు తగ్గాయనో, ఆటల్లో ఓడిపోయారనో పిల్లలను 'నీకేమీ చేతకాదు' అంటూ నిరాశ పరచకూడదు. దీనివల్ల పిల్లల ఆత్మ విశ్వాసం దెబ్బతింటుంది. మరో ప్రయత్నం చేసి అనుకున్నది సాధించేలా పిల్లలను ప్రోత్సహించాలి.
- పిల్లల ఇష్టాలు, ఆశయాలు తెలుసుకోకుండా చెప్పిన మాట వినాలంటూ ఒత్తిడి చేయకూడదు. పిల్లలు ఏవిధంగా ఆలోచిస్తున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. పిల్లల అభిరుచులను గమనిస్తూ ఉండాలి. సమయం దొరికినప్పుడల్లా పిల్లలతో మాట్లాడుతూ ఉండాలి.
- పిల్లల మీద అతిగా ప్రేమ చూపిస్తూ వాళ్లు ఏమి చేసినా సమర్థించడం కూడా మంచిది కాదు. పిల్లలకు సమయపాలన, తోటివారితో స్నేహంగా ఉండడం, పెద్దలతో మర్యాదగా మెలగడం, సమయస్ఫూర్తి నేర్పించాలి. పోషకాహారం, వ్యాయామం, వ్యక్తిగత శుభ్రతల గురించి తెలియజెప్పాలి.

కూటమి హయాంలోనే ఉద్యోగులకు స్వేచ్ఛ

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల న్యాయ పరమైన డిమాండ్ల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. త్వరలో ఆర్టీసీ, మిగిలిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి సంకల్పంతో ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు అవాకులు, చవాకులు పేలడం మానుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి స్వేచ్ఛగా పనిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్రం పూర్తిగా లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పారు. నవంబరు 1 నుంచి ఒక డీఏ ఇస్తున్నట్లు సీఎం ప్రకటించి ఉద్యోగ సంఘాల నాయకులు విధులకు ఆటంకం లేకుండా చూస్తున్నారని చెప్పారు.

యువకుడికి గాయాలు

యడ్లపాడు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పండుగ వేళ యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామంలో విషాదం నెలకొంది. బాణసంచా కాలుస్తూ ప్రమాదవశాత్తు ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన 24 ఏళ్ళ పి. సాయికిరణ్ తిమ్మాపురం గ్రామ పరిధిలోని ఓ నూలుపరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. గ్రామంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ రోజూ విధులకు వెళుతుంటాడు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం ఇంటి ముందు బాణసంచా కాలుస్తుండగా నిప్పురవ్వలు బేసిన్‌లో ఉంచిన టపాసులపై పడ్డాయి. అవి ఒక్కసారిగా పేలడంతో సాయికిరణ్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108కి సమాచారం అందించారు. 108 సిబ్బంది అతనికి ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్‌లో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సాయికిరణ్‌తో పాటు ఓ యువతికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు పేలుడు జరిగిన ఇంటి పరిసరాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	248.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	258.00

GURAZALA NAGAR PANCHAYAT

E-PROCUREMENT NOTICE

SHORT TENDER NOTICE NO.15TH FC/GZL/2023-24/JA, DT.21-10-2025

1	15th FC Grant No. of Works/Value	4 No/Rs.7.24 lakhs
2	Bid Document Download Starting Date & Time	22-10-2025 at 11:00 A.M
3	Bid Document Download End Date & Time	29-10-2025 at 04:00 P.M
4	Bid Submission Closing Date & Time	29-10-2025 at 05:00 P.M
5	Commercial Bid Opening Date & Time	29-10-2025 at 05:01 P.M

E-Tender Website: http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication npgurazala@gmail.com
Sd/-Y.V.L.Sivannarayana Rao, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA


GURAZALA NAGAR PANCHAYAT

E-PROCUREMENT NOTICE

SHORT TENDER NOTICE NO.15TH FC/GZL/2023-24/JA, DT.21-10-2025

1	15th FC Grant No. of Works/Value	4 No/Rs.7.61 lakhs
2	Bid Document Download Starting Date & Time	22-10-2025 at 11:00 A.M
3	Bid Document Download End Date & Time	05-11-2025 at 04:00 P.M
4	Bid Submission Closing Date & Time	05-11-2025 at 05:00 P.M
5	Commercial Bid Opening Date & Time	05-11-2025 at 05:01 P.M

E-Tender Website: http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication npgurazala@gmail.com
Sd/- Y.V.L.SIVANNARAYANA RAO, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA



కొండవీడు అభివృద్ధిపై సీఎంకు నివేదిక



కొండవీడు అభివృద్ధిపై నివేదికను సీఎంకు అందిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రూ.100 కోట్ల అంచనా వ్యయంతో కొండవీడు అభివృద్ధిపై రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి అందజేశారు. చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన కొండవీడు కోట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సీఎంకు విజ్ఞప్తి చేశారు. కొండవీటి కోటను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ఎనలేని మేలు కలుగుతుందని, టెంపుల్ టూరిజానికి మంచి కేంద్రబిందువు కాగలదని చెప్పారు. గతంలో కొండవీడు కోట అభివృద్ధిపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి తెలియజేసిన అంశాలను సీఎంకు ప్రత్తిపాటి వివరించారు. పర్యాటకాభివృద్ధి కోసం కేంద్రం చేపట్టిన ఎస్ఏఎస్‌సీఐ, స్వదేశీ దర్శన్ పథకాల్లో కొండవీడు ప్రాజెక్టును చేర్చడంలో ప్రత్యేక చొరవ చూపాలని ముఖ్యమంత్రిని ప్రత్తిపాటి విన్నవించారు. అలాగే చిలకలూరిపేట నియోజకవర్గ సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని ఈ సందర్భంగా సీఎంను ప్రత్తిపాటి కోరారు. ముఖ్యంగా రైతాంగానికి మేలు చేసే ఎత్తిపోతల పథకాల సామర్థ్యం పెంపునకు సరిపడా నిధులు కేటాయించి, నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం పెంపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీల హామీతో గతేడాది నియోజకవర్గ రైతాంగం విరివిగా పొగాకు సాగు చేసిందని, ప్రభుత్వం చేపట్టిన కొనుగోళ్ల ప్రక్రియ వల్ల అందరికీ న్యాయం జరగలేదని పేర్కొన్నారు. సమస్యను పరిశీలించి చిలకలూరిపేట సహా పొగాకు సాగుచేసిన రైతాంగానికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని ప్రత్తిపాటి కోరారు.

దీపావళి వేడుకల్లో నారా భువనేశ్వరి

తాడేపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం ఉండవల్లిలోని చిగురు చిల్డ్రన్స్ హోమ్‌లో అనాథ పిల్లలతో కలిసి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి సోమవారం రాత్రి దీపావళి వేడకల్లో పాల్గొన్నారు. అక్కడ ఉన్న పిల్లలకు టపాసులు, స్వీట్లు పంచడమే కాక వారితో కలిసి టపాసులు కాల్చి వారికి స్వయంగా భోజనం వడ్డించారు. పిల్లలతో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకున్నారు. 90 మంది ఉండే ఆ చిల్డ్రన్స్ హోమ్‌లో దాదాపు గంట సమయంపాటు నారా భువనేశ్వరి పిల్లలతో గడిపి వారితో ఫోటోలు దిగి పిల్లలను ఆశీర్వదించారు.





పిల్లలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న భువనేశ్వరి

మెడికల్ కళాశాలలపై వైసీపీ దుష్ప్రచారం

● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ హయాంలో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మించి పేదలకు అత్యాధునిక వైద్యసేవలను తీసుకురావడం మాజీ సీఎం జగన్‌కు ఏమాత్రం ఇష్టం లేనట్లు ఉందని గురజాల ఎమ్మెల్యే, శాసనసభ సదుపాయాల కమిటీ సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ పేదలకు అత్యాధునిక వైద్యసేవలను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తుంటే వైసీపీ బురదజల్లే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. పీపీపీ విధానంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 220 అదనపు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయని, వాటిలో 110 సీట్లు పేద, మధ్యతరగతి పల్నాడు విద్యార్థులకు కేటాయిస్తామని చెప్పారు. జగన్ అనాలోచిత నిర్ణయాలతో మెడికల్ కళాశాలల నిర్మాణానికి పది సంవత్సరాలకు పైగా సమయం పట్టిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా కేవలం రెండేళ్లలో వీటి నిర్మాణాన్ని పూర్తి చేసి 1750 మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో ఉందని చెప్పారు. జగన్ ప్రభుత్వమే ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 50 శాతం సీట్లను ప్రైవేటీకరించిందని, కూటమి ప్రభుత్వం కొత్తగా ఎలాంటి ప్రైవేటీకరణను చేయడం లేదని స్పష్టం చేశారు. పీపీపీ విధానంతో మెడికల్ కళాశాలలు 33 ఏళ్ల తరువాత పూర్తిగా ప్రభుత్వ స్వాధీనంలోకి వస్తాయన్నారు. రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ రావడాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు అబద్ధపు ప్ర చారానికి పూనుకున్నారన్నారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలంలో ఆర్థిక లావాదేవీలు వ్యక్తిగత కక్షల వల్ల జరిగిన హత్యను వైసీపీ కులాలకు అంటగడుతోందని అన్నారు. వైసీపీ రాజకీయ పార్టీ కాదని, అది ఒక రాక్షస సమూహమని ఎమ్మెల్యే యరపతినేని మండిపడ్డారు.

రేపటి నుంచి బిలియర్డ్స్ టోర్నమెంట్

● పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎల్‌వీఆర్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న క్లబ్ పాలకవర్గ ప్రతినిధులు బ్రహ్మేశ్వరరావు, యాగంటి దుర్గారావు

గుంటూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరులోని ఎల్‌వీఆర్ క్లబ్‌లో గురువారం నుంచి ఏపీ బిలియర్డ్స్ అండ్ స్నూకర్ ర్యాంకింగ్ పురుషుల టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఎల్‌వీఆర్ అండ్ సన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబరు 3వ తేదీ వరకూ ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ టోర్నమెంట్ కోసం ఎల్‌వీఆర్ క్లబ్‌లోని బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్ కాంప్లెక్సులో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేశారు. టోర్నమెంట్ పోస్టర్‌లను ఎల్వీఆర్ అండ్ సన్స్ క్లబ్ అధ్యక్షుడు షైనేని బ్రహ్మేశ్వరరావు, కార్యదర్శి యాగంటి దుర్గారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ పోటీలను ఏపీ బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు వచ్చే ఏడాది జనవరిలో హరియాణాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. బిలియర్డ్స్ విభాగంలో 38 ఎంట్రీలు, స్నూకర్స్ విభాగంలో 215 ఎంట్రీలు రిజిష్టర్ అయ్యాయని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంట్రీలు అత్యధికంగా నమోదవడంతో ఈ టోర్నమెంట్‌కు మరింత ప్రాధాన్యమేర్పడిందని నిర్వాహకులు పేర్కొన్నారు. 1987లో ఎల్‌వీఆర్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో గుజరాత్‌కు చెందిన గీత్ సేత్ పాల్గొని 147 పాయింట్లు చేసి గిన్నిస్ బుక్ రికార్డు సాధించాడని, ఈ క్లబ్ నిర్వహించిన పోటీల్లో అంతర్జాతీయ క్రీడాకారులు అశోక్ శ్యాండిల్య, పంకజ్ అద్వానీ, మనోజ్ కొఠారి, అరవింద్ సవూర్, ఓ.బి.అగర్వాల్ తదితరులు పాల్గొని క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చారని చెప్పారు. ఈ టోర్నమెంట్ నిర్వాహక కార్యదర్శిగా పులివర్తి వెంకటేశ్వరరావు (అజార్), ఉపాధ్యక్షులు వణుకూరి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి ఏల్చూరి వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి కె.శ్రీనివాసరావు, టోర్నమెంట్ నిర్వాహక అధ్యక్షులుగా జి.స్వరాజ్యరావు, ఉపాధ్యక్షులుగా టి.పాండురంగారావు, సంయుక్త కార్యదర్శిగా వి.బాలాజీ సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేశారు. ఏపీ స్టేట్ బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్ కార్యదర్శి వి.సుశీల్, అధ్యక్షుడు ఇంద్రనీల్ ఈ పోటీలలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సహకారాన్ని అందిస్తారని నిర్వాహకులు తెలిపారు.

ఉమ్మడి జిల్లా బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక



ఎంపికయిన ఉమ్మడి గుంటూరు జిల్లా బాస్కెట్ బాల్ అండర్ 17 జట్టు

చిలకలూరిపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ బాస్కెట్‌బాల్ అండర్ 14,17 విభాగాలలో బాలబాలికల జట్ల ఎంపిక చిలకలూరిపేట ఏఎంజీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ మహిళా కార్యదర్శి పద్మావతి, ఏఎంజీ హైస్కూల్ హెచ్ఎం కె.కృపాదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల నుంచి సుమారు 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గుంటూరు జిల్లా అండర్ 14కు ఎంపికైన క్రీడాకారులు నవంబరు 1వ తేదీ నుంచి 3 వరకు చిత్తూరు జిల్లా మదనపల్లెలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు చెప్పారు. అండర్ 17కు ఎంపికైన క్రీడాకారులు కృష్ణాజిల్లా నూజివీడులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.

ఆస్తి పంపకాల్లో వివాదం

● అంత్యక్రియలు నిర్వహించేందుకు కొడుకుల నిరాకరణ

యడ్లపాడు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సొలస గ్రామంలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఆస్తి పంపకాల విషయంలో వివాదం నెలకొనటంతో కన్నతండ్రి మృతదేహానికి అంత్యక్రియలు చేసేందుకు కుమారులు నిరాకరించారు. గ్రామానికి చెందిన గువ్వల అంజనేయులు (80) అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు నాగేశ్వరరావు కొన్నేళ్ళ కిందట తెలంగాణ వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. అంజనేయులు ప్రస్తుతం తన చిన్న కుమారుడు శ్రీనివాసరావు వద్దనే గ్రామంలో ఉంటున్నారు. అనారోగ్యంతో ఆదివారం ఆయన మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుమారులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు మధ్య ఆస్తి విషయంలో వివాదం మొదలైంది. ఈ క్రమంలో మంగళవారం అంత్యక్రియల కోసం ఏర్పాటు చేసిన పాడెను ఇంటి బయట రోడ్డుపైనే వదిలివేశారు. ఆస్తి విషయం తేలాలంటూ వాదన పెట్టుకున్నారు. గ్రామ పెద్దలు, పోలీసులు నచ్చ చెప్పినా పంపకాల విషయంలో మొండి వైఖరి అవలంబించటం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి గ్రామ పెద్దల చొరవతో అంత్యక్రియలు పూర్తి చేశారు.

సాగర్‌లో 587 అడుగుల నీటి మట్టం

విజయపురిసౌత్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నీటిమట్టం మంగళవారం నాటికి 587.80 అడుగులు ఉంది. ఇది 305.98 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,800 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 8,718 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,561 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లోగా 52,579 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 52,579 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

టెయిల్‌పాండ్‌లో రెండు యూనిట్లలో విద్యుదుత్పత్తి

రెంటచింతల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో మంగళవారం రెండు యూనిట్ల ద్వారా 1.0736 ఎంయూల విద్యుదుత్పత్తి జరిగినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు తెలిపారు.ప్రాజెక్టు 20 క్రస్ట్ గేట్లకు గాను 3 గేట్లను 1.50 మీటర్ల మేర ఎత్తి 21,258 క్యూసెక్కులు,టేల్ రేస్ చానల్ ద్వారా 8,595 క్యూసెక్కులు మొత్తంగా 29,853 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నట్లు వారు చెప్పారు. ఎగువన ఉన్న సాగర్, ఎత్తిపోతల జలపాతం, హాలియా వాగుల నుంచి 32,561 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుందని తెలిపారు. రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో 75.50 మీటర్ల మేర నీరుండగా ఇది 7.080 టీఎంసీలకు సమానమని వెల్లడించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



కల్యాణ్ చక్రవర్తి (ఫైల్‌ఫొటో)

మాచర్ల రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మాచర్ల పట్టణ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. ఏలూరు జిల్లా అనపనేనివారిగూడెంకు చెందిన కొత్తూరు కల్యాణ్ చక్రవర్తి (28) దుర్గిలో ఓ గది అద్దెకు తీసుకొని మాచర్లలోని ఓ ఫర్టిలైజర్స్ షాపులో ఫీల్డ్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంపై టౌన్‌షిప్ నుంచి ప్రధాన రహదారిపైకి రాగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన కల్యాణ్ చక్రవర్తిని స్థానికులు మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అతడు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మాచర్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగుపాటుకు మహిళా రైతు మృతి



యడ్ల మాణిక్యమ్మ (ఫైల్‌ఫొటో)

దాచేపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పిడుగు పాటుకు గురై దాచేపల్లిలో మంగళవారం ఓ మహిళా రైతు మృతి చెందింది. దాచేపల్లికి చెందిన యడ్ల మాణిక్యమ్మ పత్తిచేలో కలుపు తీస్తుండగా ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు రావటంతో వర్షం పడుతుందన్న హడావుడిలో తోటి రైతులు, వ్యవసాయ కూలీలతో కలిసి సమీపంలోని చెట్టు కిందకు చేరింది. ఈలోగా పిడుగు పడటంతో చెట్టు కింద ఉన్న యడ్ల మాణిక్యమ్మ తలకు తీవ్ర గాయమై రక్త స్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న కూటమి నేతలు, సీపీఐ నాయకులు మృతురాలికి నివాళులర్పించారు.

బెల్లంకొండలో యువకుడు..



జక్రయ్య (ఫైల్‌ఫొటో)

బెల్లంకొండ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ మండలంలోని మన్నె సుల్తాన్‌పాలెం గ్రామంలో పిడుగుపాటుకు గురై ఓ యువకుడు మృతి చెందాడు. మన్నె సుల్తాన్‌పాలెం గ్రామానికి చెందిన మార్బూరు జక్రయ్య (24) పశువులను మేపేందుకు అడవికి వెళ్లాడు. మంగళవారం సాయంత్రం భారీ వర్షంతో పాటు పెద్ద శబ్దంతో పిడుగు జక్రయ్య సమీపంలో పడటంతో గాయాలపాలై జక్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034.

(రూల్ 8 (1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **1. రావి నాగేశ్వరరావు,** తండ్రి: సింగయ్య, డి.నెం. 24-17-107, 7వ లైన్, వర్కర్స్ కాలనీ, నల్లచెరువు, గుంటూరు-522003. **2. రావి సింగయ్య,** డి.నెం. 24-17-107, 7వ లైన్, వర్కర్స్ కాలనీ, నల్లచెరువు, గుంటూరు-522003. **3. నేలకుర్తి శ్రీనివాసులు,** డి.నెం. 20-18-89, 16వ లైన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు వారు అగ్రిమెంట్ నెం. **GUNBRTF1610300019** తాలూకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,03,88,183/ - (అక్షరాలా ఒక కోటి మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. **24-01-2023**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు (చట్టం)లోని సెక్షన్ 13(4) ప్రకారం అధీకృత అధికారి మా ఎగ్జిక్యూటివ్‌ని సహాయంతో ది. **16-10-2025** తేదిన ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి అధీకృత అధికారి ఈరోజు అనగా **ది.16-10-2025** తేదిన నేరుగా భౌతికంగా స్వాధీనం చేసుకున్న ఆస్తి క్రింద పేర్కొనబడింది. ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,03,88,183/- (అక్షరాలా ఒక కోటి మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, పర్చూరు సబ్ జిల్లా, పర్చూరు మండలం, నాగులపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, ఉప్పుటూరు హామ్లెట్, ఉప్పుటూరు గ్రామ సర్వే నెం.98/2 లో విస్తీర్ణం 2032.8 చ.గ.లు లేదా 1707.55 చ.మీ.ల ఖాళీ స్థలంకు **హద్దులు: తూర్పు:** పోట్రూ సుబ్బారావు గారి భూమి, **దక్షిణం:** వేమూరి సుబ్బారావు గారి స్థలం, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కొల్లా బుచ్చయ్య గారి భూమి. పై విస్తీర్ణంలో 2032.8 చ.గ.లు లేదా 1707.55 చ.మీ.ల ఖాళీ స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ పర్చూరు యొక్క డాక్యుమెంట్ నెం. 241/2016 కి అనుగుణంగా ఉంది).

తేది: 16-10-2025 అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్-మాదాపూర్, 3వ అంతస్తు, KTC ఇల్యూమినేషన్, ప్లాట్ నం.32 నుండి 34 & 39 నుండి 41, ఇమేజ్ హాస్పిటల్ లేన్, గఫూర్ నగర్, మాదాపూర్, హైదరాబాద్-500081

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు & హామీదారులు బ్యాంక్ నుండి వారు పొందిన రుణాన్ని అసలు మరియు వడ్డీతో కలిపి చెల్లించుటలో విఫలమైనారు మరియు సదరు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఆఖరుగా తెలిసిన వారి చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద వారికి ప్రకటనలు పంపబడినవి, అయితే అవి వారికి అందకుండానే తిరిగి వచ్చినవి మరియు వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయడమైనది.

క్ర సం.	రుణగ్రహీతల పేరు/ ప్రకటన తేది/ఎన్‌పిఏ తేది	స్వాధీనం చేసుకొనబోయే ఆస్తుల వివరాలు/ సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	బకాయి మొత్తం
1	శ్రీ అబ్బూరి హనుమయ్య, తండ్రి స్వర్గీయ శ్రీ చిన్న వెంకట సుబ్బయ్య, 2) శ్రీ అబ్బూరి శివ ప్రసాద్ తండ్రి శ్రీ అబ్బూరి హనుమయ్య, ఇం.నం. 13-6-437/2/ఇ/ఎ, స్పందన నిలయం, లక్ష్మీ నగర్, రింగ్ రోడ్, మెహిదీపట్నం, హైదరాబాద్-500028. శాశ్వత చిరునామా: ఇం.నం.1-33, గోవిందాపురం (పిఓ), చిలకలూరిపేట (మం),గుంటూరు జిల్లా- 522616. వ్యాపార చిరునామా: 1. శ్రీ అబ్బూరి హనుమయ్య, మెసర్స్ శ్రీ ప్రసన్నాంజనేయ కాంట్రాక్ట్ వర్క్స్, 2. శ్రీ అబ్బూరి శివ ప్రసాద్, (డైరెక్టర్), మెసర్స్ వెస్పర్ సాఫ్ట్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఇం.నం.13-6-437/2/ఇ/ఎ, స్పందన నిలయం, లక్ష్మీ నగర్, రింగ్ రోడ్, మెహిదీపట్నం, హైదరాబాద్- 500028. ఖాతా నం: 30892465014. డిమాండ్ ప్రకటన తేది: 04.10.2025. శాఖ: మెహిదీపట్నం (11744)	శ్రీ అబ్బూరి హనుమయ్య తండ్రి స్వర్గీయ శ్రీ చిన్న వెంకట సుబ్బయ్య పేరున గల, ఎస్ఆర్‌వో గోల్కొండ వద్ద నమోదైనట్టి నమోదిత సేల్ డీడ్ నం.2421/2011 తేది 28.07.2011 ప్రకారం హైదరాబాద్, గుడిమల్కాపూర్, లక్ష్మీ నగర్ వద్ద గల సర్వే నంబర్లు 278, 279 మరియు 280 లో ప్లాట్ నంబర్లు 34 మరియు 35పై నిర్మించబడినట్టి, బ్లాక్ నం.6, జీహెచ్ఎంసీ వార్డ్ నం. 13 కలిగిన ఆవరణలోని " సీతా అనీషా రెసిడెన్సీ"గా పిలువబడే బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని 85 చ.గజాలు లేదా 66.88 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన భూమి అవిభాజ్య వాటాతో కలిపి 100 చ.అ.లు విస్తీర్ణం కలిగిన స్టిల్ట్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్‌తోపాటు (ప్లింత్ ఏరియా, బాల్కనీలు, కారిడార్లు, మెట్లు మరియు ఇతర కామన్ ఏరియాలు కలుపుకుని) 1997 చ.అ.ల సూపర్ బిల్ట్ అప్ ఏరియా విస్తీర్ణం కలిగిన మూడవ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నం.301 యావత్తు. సరిహద్దులు: ఫ్లాట్ నం. 301 సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పశ్చిమం: 7'-0" వెడల్పు కారిడార్ & మెట్లు. మొత్తం భూమి సరిహద్దులు: (ప్లాట్ నం.34 మరియు 35) : ఉత్తరం: 80 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: ఖాళీ భూమి (పార్క్), తూర్పు: ప్లాట్ నం.33, పశ్చిమం: ప్లాట్ నం.36.	04.10.2025 నాటికి రూ. 14,13,573/- ప్లస్ దానిపై వడ్డీ, ఛార్జీలు & అనుషంగిక ఖర్చులు.

నోటీసు ప్రత్యామ్నాయ సర్వీసుకు చర్యలు తీసుకొనబడుచున్నవి. ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు వారి హామీదారులు (వర్తించు విధంగా) ఇందుమూలంగా కోరబడుతున్నారు, లేనిచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజుల తర్వాత తదుపరి చర్యలు తీసుకొనబడతాయి.

తేది: 21.10.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034.

(రూల్ 8 (1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **1. బొప్పుడి రామారావు,** తండ్రి: వీరయ్య, డి.నెం. 3-36/5, మరబావి సెంటర్, గణపవరం (గ్రా), నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా -522619. **2. మాలిశెట్టి అరుణ,** భర్త: రాము, డి.నెం. 4-13, పడమటి బజార్, పోలేరమ్మ గుడి దగ్గర, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా-522619. **3. బొప్పుడి వీరమ్మ,** భర్త: రామారావు, డి.నెం. 4-549/44, గ్రౌండ్ ఫ్లోర్, కళ్యాణి రోడ్డు, ఎల్.జి షోరూమ్ దగ్గర, రింగ్ రోడ్డు, కోరిటెపాడు, గుంటూరు-522061 వారు అగ్రిమెంట్ నెం. **CHLPTTF1610250001** తాలూకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,03,82,963/ - (అక్షరాలా ఒక కోటి మూడు లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. **24-01-2023**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు (చట్టం)లోని సెక్షన్ 13(4) ప్రకారం అధీకృత అధికారి మా ఎగ్జిక్యూటివ్‌ని సహాయంతో ది. **16-10-2025** తేదిన ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి అధీకృత అధికారి ఈరోజు అనగా **ది.16-10-2025** తేదిన నేరుగా భౌతికంగా స్వాధీనం చేసుకున్న ఆస్తి క్రింద పేర్కొనబడింది. ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,03,82,963/ - (అక్షరాలా ఒక కోటి మూడు లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, యడ్లపాడు మండలం, వంకాయలపాడు గ్రామ పంచాయితీ ఏరియా, వంకాయలపాడు గ్రామం, డి.నెం: 218 లో గల ఎకరా 3.76 సెంట్ల విస్తీర్ణం భూమి, ఆర్.డి.ఓ. నరసరావుపేట వారి ప్రక్రియల ద్వారా ఆర్.సి. నెం. 6883/2015-8 ప్రకారం వ్యవసాయేతర భూమిగా మార్చబడింది. దాని ప్రకారం, డి.నెం. 218-సి లోని ఎకరా 3.76 సెంట్ల విస్తీర్ణం గల భూమి ప్లాట్లుగా విభజించబడింది అందులో ప్లాట్ నెం. 58, 59 మరియు 60 లలో ఉన్న మొత్తం 777 చదరపు గజాలు లేదా 649.64 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం గల డోర్ నెం. 4 లోని ఆస్తి యొక్క హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం. 51, 52, 53 లలో గల స్థలం - 132 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 57 లో గల స్థలం - 53 అడుగులు, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు - 132 అడుగులు, **ఉత్తరం:** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు - 53 అడుగులు. పైన తెలిపిన సరిహద్దులలో ప్లాట్ నెం. 58, 59 మరియు 60 లలో గల మొత్తం 777 చదరపు గజాలు లేదా 649.64 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. కోరిటెపాడు యొక్క డాక్యుమెంట్ నెం. 4073/2016 కు సంబంధించినది.)

తేది: 16-10-2025 అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బెల్లంకొండ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ ఏఈ పవర్‌కుమార్ పేర్కొన్నారు. 33కేవీ లైన్‌ల మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బెల్లంకొండ, పాపాయపాలెం సబ్‌స్టేషన్‌ల పరిధిలో అన్ని గ్రా మాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ పేర్కొన్నారు. ఈ విష యాన్ని వినియోగ దారులు, రైతులు గమనించి విద్యుత్‌శాఖ అధికారులకు సహక రించాలని కోరారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

తుళ్లూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన దొండపాడు సీడ్ యాక్సెస్ రోడ్డు మీద జరిగింది. పల్నాడు జిల్లా అమరావతి మండ లం నెమలికల్లు గ్రామానికి చెందిన తొరతి గోపి (35) బతుకు తెరువు కోసం కూలీ పనులు చేసుకుంటూ తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామంలో ఉంటున్నాడు. మంగ ళవారం వడ్డమాను పొలంలో పనిచేస్తున్న వారికి క్యారేజీ ఇవ్వడానికి వెళుతున్న క్రమంలో సీడ్ యాక్సెస్ రోడ్డు జంక్షన్ వద్ద టిప్పర్ అతడి బైకును ఢీ కొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో సంఘట నా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం గోపి మృతదేహాన్ని మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

కొత్త డీఏ జీవోను సరి చేయాలి

సత్తెనపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దీపావళి కానుకగా ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించిన డీఏలో ఎరియర్స్ రిటైర్ అయిన తరువాత ఇస్తామని చెప్పటం, సీపీఎస్ గు రించి ప్రస్తావించక పోవటంపై ఉద్యోగులు, ఉపాధ్యాయ కార్మికులకు తప్పుడు సమాచా రం అందుతుందని ఎస్‌టీయూ రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు ఎస్ఎం సుభానీ మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య మంత్రి వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకొని ఎరియర్స్ పీఎఫ్ ఖాతాల్లో జమ య్యేలా చూడాలన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

అచ్చంపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనూరు గ్రామంలో గల ఎంపీపీఎస్ ఓల్డ్ యూపీ పాఠశాలకు మైక్ సెట్టు నిమిత్తం స్నేహ హస్తాల ఫౌండేషన్ రూ.10వేలు విలువ గల సెట్టును అందించా రు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో ఎంఈవో ఏకుల ప్రసాదరావు చే తుల మీదుగా ఉపాధ్యాయులకు అందించా రు. మైక్ సెట్టు కోసం పాఠశాల ఉపాధ్యా యులు గంగయ్య రూ.5వేలు అందించారు.

పశు వైద్యశిబిరం

దుర్గి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీ య గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మించాలపాడులో మంగళవా రం గుంటూరు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరా న్ని నిర్వహించారు. మాచర్ల ఏరియా పశువై ద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ మో హన్‌రెడ్డి పాల్గొని పశువుల్లో వచ్చే వివిధ గ ర్భకోశ వ్యాధులపై పశుపోషకులకు అవగా హన కల్పించారు. అలాగే అధిక పాల ఉత్ప త్తి నైపుణ్యాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో దుర్గి పశువైద్యాధికారి డాక్టర్ దిలీప్, డాక్టర్ హర్షవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ల సమ్మెతో రోగుల ఇబ్బందులు

రెంటచింతల, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): డాక్టర్ల సమ్మెతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు అందక రోగులు ఇబ్బందులు ప డుతున్నారు.రెంటచింతల, గోలి ఆరోగ్యకేం ద్రాల్లోని డాక్టర్లు గత నెల 29 నుంచి చేస్తు న్న సమ్మె మంగళవారం నాటికి 23వ రోజు కు చేరింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు డాక్టర్ల సమ్మెతో ఉసూరుమంటూ వె నక్కిపోతున్నారు. ఆరోగ్య కార్యకర్తలే అరకొర గా వైద్యసేవలు అందిస్తున్నారు. డాక్టర్ల న్యా యబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం పరి ష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నేత గాడిపర్తి శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్య దర్శి రాగిడి ప్రతాప్ బాబులు కోరారు.

చేజర్లలో ఆకాశ దీపం పూజలు

నకరికల్లు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): చేజర్లలోని గంగా భ్రమరాంబ పార్వతి సమే త కపోతేశ్వర స్వామి దేవాలయంలో మంగ ళవారం ఆకాశ దీపం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దీపారాధన చేశారు. బుధవా రం నుంచి ఉపవాసాలు, కార్తీక స్నానాలు, కార్తీక మాస పూజలు ప్రారంభించనున్నట్టు ఆలయ అర్చకుడు కొండకావూరి వెంకట్రామ య్యశర్మ తెలిపారు.

ఉత్కంఠవీరభద్ర స్వామికి..

కుంకలగుంటలోని భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్ర స్వామి దేవాలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామి వారికి విశేష అభిషేకాలు చేశారు. స్వామిని, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజలు చేశారు.

ఆలయాల హుండీ లెక్కింపు

రెంటచింతల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యో తి): కృష్ణానది ఒడ్డున గల సత్రశాలలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వా మి 6 నెలలకు గాను హుండీ ఆదాయం రూ.57,330 ,రెంటచింతల శివాలయం హుం డీ ఆదాయం రూ.5821లు వచ్చినట్లు సత్ర శాల ట్రస్టుబోర్డు చైర్మన్ జీవీ శివయ్య, ఎండో మెంట్ ఈవో గాదె రామిరెడ్డిలు చెప్పారు.

వృద్ధులకు అన్నదానం

గురజాలటౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యో తి): పట్టణంలోని శ్రీపాత పాటమ్మ అమ్మవా రి దేవాలయంలో మంగళవారం స్మైల్ ఫౌం డేషన్ ఆధ్వర్యాన వృద్ధులకు అన్నదానం ని ర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ఆవుల భాస్కర్, టీడీపీ సీనియర్ నేత శివ నాగు ప్రారంభించారు. పట్టణానికి చెందిన కటికల నాగేశ్వరరావు కుమారుడు కార్తీక్ జ న్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. స్మైల్ ఫౌండేషన్‌కు రూ.20 వేల ఆర్థికసాయం అందించారు.

సాగర్ విమానాశ్రయ భూముల పరిశీలన

● నేతృత్వం వహించిన సీఈవో విక్రమ్‌కుమార్ బృందం

విజయపురిసౌత్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎయిర్ పోర్ట్సు ప్లానర్స్ అండ్ డిజైన్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో విక్రమ్ కుమార్ నేతృత్వంలో మంగళవారం విజయ పురిసౌత్‌లోని విమానాశ్రయ భూములను పరిశీలించారు. నూతన విమానాశ్రయం కో సం రెవెన్యూ అధికారులు మాచర్ల మండ లంలోని నాగులవరం, పశువేముల గ్రామా ల పరిధిలో ప్రతిపాదించిన భూములను సీఈవో బృందం సందర్శించింది. ఎయిర్‌పో ర్టు స్థలం వద్ద సాంకేతిక లక్షణాలు, గాలి ది శలు, ప్రతిపాదిత భూమి స్వభావం, భూగ ర్భ జలాల స్థితి, విద్యుత్ సరఫరా, రోడ్ల దూ రం, హైవే దూరం తదితర వాటిని పరిశీలిం చారు. రెవెన్యూ అధికారులు భూమికి సం బంధించిన మ్యాపులను అందించగా సీఈవో విక్రమ్‌కుమార్ మ్యాపులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, స ర్వేయర్లు కేవై రాజు, కసిన్యానాయక్, అయ్య ప్ప తదితరులు పాల్గొన్నారు.



మ్యాపును పరిశీలిస్తున్న సీఈవో విక్రమ్‌కుమార్

భూసమస్యల పరిష్కారానికి అధికారులతో సమీక్ష

● రైతులు, అధికారులతో ఎమ్మెల్యే యరపతినేని ముఖాముఖి ● దరఖాస్తుల స్వీకరణ

పిడుగురాళ్ల, అక్టోబరు 21 (ఆంధ్ర జ్యోతి): రెవెన్యూ సమస్యల పరిష్కా రానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీని వాసరావు మండలస్థాయి అన్ని శాఖల అధికారులతో సమీక్షకు సన్నద్ధ మవుతున్నారు. గత నెలలో గురజాల, మాచ వరం మండలాల్లో నిర్వహించిన సమీక్షలో పలువురు రైతుల నుంచి స్వీకరించిన ఫిర్యా దులను అధికారులతో అక్కడికక్కడే పరిష్క రించి దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే యరపతినేని అధికారులతో మాట్లా డి త్వరగా పరిష్కరించే దిశగా ఆ రెండు మండలాల్లో నిర్వహించిన సమీక్ష సత్ఫలితాలి వ్వడంతో గురువారం దాచేపల్లి, శుక్రవారం పిడుగురాళ్ల మండలాల్లో ప్రత్యేక సమీక్షను నిర్వహించనున్నారు. ఈ సమీక్షకు మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు హాజరు కానున్నారు. 23న దాచేపల్లి విజయభాస్కర కల్యాణ మండపం, 24న పిడుగురాళ్ల మా ర్కెట్ యార్డు ఆవరణలో సమీక్షలు నిర్వహిం చనున్నారు. గత వైసీపీ పాలనలో పలు గ్రామాల రైతులకు సంబంధించి సొంత భూములకు కూడా ఆన్‌లైన్ నుంచి తొలగిం చడం, మరికొన్ని గ్రామాల్లో భూమిపై హక్కు లేని కొందరు ఆన్‌లైన్‌లో నమోదు చేయించు కోవడం వంటి సమస్యలపై గతంలో జరిగిన సమీక్షల్లో అధికంగా ఫిర్యాదులు అందాయి.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్థల పరిశీలన

దాచేపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే యర పతినేని శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో గురువారం జరగనున్న అన్ని శాఖల అధికారులతో జరి గే సమావేశ వేదిక ప్రాంగణా న్ని దాచేపల్లి తహసీల్దార్ శ్రీని వాస్‌యాదవ్, కూటమి నేతలు పరిశీలించారు. గురువారం వివి ధ శాఖల అధికారులతో కలసి ఆయా శాఖల్లో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమా లపై ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వ హించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా, మండల అధికారులు హాజరుకానున్నారు. తహసీల్దార్‌తో పాటు నగర పంచాయతీ కమి షనర్ జీ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటేశ్వర రావు, ఏవో వెంకటేష్, పాల్గొన్నారు.



అధికారులతో సమావేశ వేదిక స్థలాన్ని పరిశీలి స్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, కూటమి నేతలు

వీవోఏలకు డివైస్‌ల పంపిణీ

క్రోసూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): స్త్రీనిధి పథకం కింద రుణాల చెల్లింపులో అక్రమాలు నిరోధించేందుకే కూటమి ప్ర భుత్వం వీవోఏలకు క్యాష్ రికవరీ యాప్ లతో కూడిన డివైస్‌లు పంపిణీ చేసిందని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు మొగల్ జాన్, వెలుగు ఏపీవో షేక్ సలీం అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల వీవో ఏలకు డివైస్‌లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గతంలో రుణాల చెల్లింపుల్లో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని అన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం అక్ర మాలకు అడ్డుకట్ట వేసేందుకు గాను చెల్లింపు విధానాన్ని సమూలంగా మార్చిందని, క్యాష్ రికవరీ యాప్ తీసుకు వచ్చి డివైస్‌ల ద్వారా మొత్తాన్ని నేరుగా నేరుగా చెల్లించే విధానాన్ని అమల్లోకి తీసుకు వచ్చిందని వారు అన్నారు. డ్వాక్రా సంఘాల్లోని సభ్యులు తాము బ్యాం కుకు చెల్లించినా రుణాల వివరాలను వెంటనే డివైస్ ద్వారా పొందవచ్చన్నారు. అంతేగాక చెల్లించిన 48 గంటల్లోనే తిరిగి రుణాన్ని పొందే అవకాశం కూడా ఉంటుందన్నారు. మండలంలోని 37 మంది వీవోఏలకు ఈ సందర్భంగా డివైస్‌లు అందజేశారు. యాని మేటర్లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.




వీవోఏలకు స్త్రీనిధి యాప్‌తో కూడిన డివైస్‌లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు మొగల్ జాన్, కాంద్రు కాశయ్య

గ్యాస్ సిలిండర్ పేలి నలుగురికి తీవ్ర గాయాలు

● ధ్వంసమైన గృహం.. రూ.10 లక్షల ఆస్తి నష్టం

క్రోసూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో వంట గ్యాస్ సిలిండర్ పేలి నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మధ్యా హ్నం జరిగింది. గ్యాస్ సిలిండర్ పేలుడు ధాటికి ఒక గృహం పూర్తిగాను, మరో గృహం పాక్షికంగాను ధ్వంసమయ్యాయి. సుమారు రూ.10 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు తెలియజేశారు. ఈ సంఘటనలో కంచేటి త్రివేణి, కంచేటి సాంబశివరావు, కంచేటి యతేంద్రరా వు, కోటేశ్వరరావు అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన జరిగిన వెంటనే గాయపడ్డ వారిని సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం గుంటూరు జనరల్ ఆస్పత్రికి తరలిం చారు. వారిలో ఇద్దరి పరిస్థితి కొంత ఆందోళనకరంగా ఉందని కుటుంబసభ్యులు తెలియజేశారు. కంచేటి త్రివేణి అనే మహిళ వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యి ఈ పేలుడు సంభవించినట్టు తెలిపారు. పేలుడు ధాటికి గృహం పూర్తిగా నేల మట్టమైంది. పెదకూరపాడు సీఐ పత్తిపాటి సురేష్, క్రోసూరు ఎస్ఐ పవి రవిబాబు, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, స్థానికులు వెంటనే స్పం దించి మంటలను ఆర్పి వేశారు. కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలియజేశారు.



ధ్వంసమైన గృహం

విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేత

రాజుపాలెం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాజుపాలెంలోని జిల్లా పరి షత్ హైస్కూల్ విద్యార్థులకు మంగ ళవారం ఉచితంగా భోజన ప్లేట్లను అందజేశారు. పాఠశాలకు చెందిన ఇంగ్లిష్ టీచర్ షేక్ అల్లాబక్షు గుంటూ రు పట్టణంలోని గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్ అసోసియేషన్ సభ్యులుగా ఉన్నారు. అదే వాకింగ్ ట్రాక్‌కు చైర్మన్‌గా ఉన్న బండి అశోక్ రెడ్డికి పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు భోజన సమ యంలో పడుతున్న ఇబ్బందులను వివరిం చారు. విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసు కున్న అశోక్‌రెడ్డి తన పాప బండి సాహితీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నుంచి 330 భోజన ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. గతంలో కూడా ఇదే ట్రస్ట్ నుంచి పాఠశాలకు మైక్ ఉచితంగా అందజేశారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం ట్రస్ట్ చైర్మన్ అశోక్‌రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. పాఠ శాలకు మైక్, 330 ప్లేట్లు రావటానికి కారణమైన ఉపాధ్యాయుడు షేక్ అల్లాబక్షు ను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యా య బృందం అభినందించారు.



విద్యార్థులకు ప్లేట్లను అందజేస్తున్న సాహితీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండి అశోక్‌రెడ్డి తదితరులు

ట్రంపు భారత్‌పై సుంకాలను విరమించుకోవాలి

● సీపీఎం నేతలు

నకరికల్లు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపు భార తదేశంపై విధించే సుంకాలను రద్దు చేసుకో వాలని సీపీఎం మండల కార్యదర్శి గాడిద మళ్ళ పిచ్చారావు అన్నారు. సోమవారం దీపావళి రోజున ప్రపంచానికి నరకాసుడిగా మారాడని ట్రంపు దిష్టి బొమ్మను చేజర్లలో దహనం చేశారు. ఊర వాగుసెంటర్ నుంచి తూర్పు బావిసెంటర్ వరకు నిరసన ర్యాలీ ప్రదర్శించి దిష్టి బొమ్మను దహనం చేశారు. వీసాలపై డాలర్ల భారాన్ని మోపటాన్ని ఆక్షే పించారు. కార్యక్రమంలో ఈవూరి అప్పి రెడ్డి, గుంజా వెంకటేశ్వర్లు, చట్టు కోటేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, ఈవూరి లక్ష్మారెడ్డి, బాణావత్ దుర్గాబాయి, కొండానాయక్, రామాంజీ నాయక్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగులకు డీఏ ప్రకటించడం హర్షణీయం

● ఎస్‌జీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కూటమి అధికారం లోకి వచ్చాక ఉద్యోగులకు ఒక డీఏ ప్రకటించడం హర్షణీయమని సెకండ్ గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లగుండ్ల శ్రీని వాసరావు మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఉద్యోగ, పెన్ష నర్ల కరువు భత్యం మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాల్లో ఆనందం నిండుకుందన్నారు. పెన్షనర్లకు ఇచ్చే ఎరియర్స్‌పై ప్రభు త్వం పునరాలోచించాలని శ్రీనివాసరావు కోరారు.

60, 61 జీవోలను సవరించాలి

● ఎస్టీయూ నేతలు

దుర్గి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, పెన్షనర్లకు కరువు భత్యాన్ని మంజూరు చేస్తూ రాష్ట్ర ఆర్థికశాఖ విడుదల చేసిన మోసపూరిత 60, 61 జీవోలను సవరించాలని ఎస్టీయూ నేతలు డిమాండ్ చే శారు. మంగళవారం దుర్గిలో వారు విలేకరులతో మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్య సంఘాల సమావే శంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రకటనకు భి న్నంగా కరువు భత్యానికి సంబంధించిన జీవోలను ప్రభుత్వం వి డుదల చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. సీపీఎ స్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలపై ప్రస్తావనే రాలేద ని, ఇచ్చిన జీవోలను వెంటనే సవరించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జీసీహెచ్ అనంతరామ య్య, దుర్గి మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నబీసాహెబ్, కట కం అపర్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఏడుకొండలు, ఆర్థిక కార్యదర్శి భూసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాగి కోటేశ్వరరావు సేవలు మరువలేనివి

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

నకరికల్లు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు తొలి ఎంపీపీ సాగి కోటేశ్వరరావు సేవలు మరువ లేనివని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. కోటేశ్వరరావు మొదటి వర్ధంతి సందర్భంగా చల్లగుండ్లలోని ఆయన నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి కన్నా నివాళులర్పించారు. గ్రామంలోని సాగి కోటే శ్వరరావు విగ్రహానికి, వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కోటేశ్వరరావు కుటుంబ సభ్యు లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కను మూరి బాజీ చౌదరి, దరువూరి నాగేశ్వరరావు, సత్తెనపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలినేడి రామస్వామి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న ఎస్ఈ డాక్టర్ విజయకుమార్

మాచర్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విద్యుత్‌శా ఖ డివిజన్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్ఈ డాక్టర్ పి.విజయకుమార్ ఆధ్వర్యాన అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అగ్రికల్చర్ వర్క్స్, రెవెన్యూ కలెక్షన్స్, ఆర్‌డీఎస్ఎస్ పనులు, పీఎం సూర్యఘర్ ప్రోగ్రెస్‌పై రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ సింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బాలో సమస్యలను పరిష్కరించాలి

దుర్గి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దుర్గిలోని క స్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని దళిత బహుజన సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కుక్క మూడి ప్రసాద్ కోరారు. మంగళవారం కస్తూర్బా పాఠశాల తనిఖీకి వచ్చిన జీసీడీవో రేవతిని కలిసి ప్రసాద్ వినతిపత్రం అందించారు. పాఠశాలలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులపై ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి చిన్నచూపు చూస్తున్నారంటూ విద్యార్థినుల తల్లి దండ్రులతో కలిసి వినతిపత్రం అందించారు. పా ఠశాలలో వసతుల లేవని, టాయిలెట్స్ దుర్వాసన వస్తున్నాయని, సిబ్బంది కొరత ఉందని చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించి న జీసీడీవో రేవతి మాట్లాడుతూ సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానన్నారు.

పోలీసుల త్యాగాలు వృథాకావు

రెంటచింతల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ కోసం ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల త్యాగాలు ఎన్నటికి వృథా కావని వారి త్యాగనిరతిని ఎల్లప్పుడూ స్మరిస్తూనే ఉంటామని పలువురు వక్తలు పేర్కొన్నారు. రెంట చింతలలోని సాగర్‌మాత జూనియర్ కళాశాల, గి రిజన సంక్షేమ గురుకులంలో అమరవీరుల సం స్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రి న్సిపాళ్ళు ఫాదర్ ఎలీషారాజ్, ఎస్.మోహన్, వి ద్యావేత్త శ్రీనివాసరావు, భాగ్యమేరి, మస్తానమ్మ, పీవీ.నరసింహారావు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తున్న సాగరమాత కళాశాల బాల బాలికలు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే యూటీఎఫ్ లక్ష్యం

దాచేపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే యూటీ ఎఫ్ లక్ష్యమని యూటీఎఫ్ పల్నాడు జిల్లా సెక్రటరీ వట్టెపు నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను యూటీఎఫ్ నాయకులు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. దాచేపల్లి మండలంలోని నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను కలసి వారి సర్వీస్ రిజిస్టర్లు, యూటీఎఫ్ డెయిరీ, ఎన్ఎంఎంఎస్ మోడల్ బుక్స్ ఇచ్చి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే యూటీ ఎఫ్ లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి టీ ఆనంద్‌కు మార్, అధ్యక్షుడు రాజారావు, గౌరవ అధ్యక్షు డు ఏసయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

రాజుపాలెం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ఎంతో అవసరమని హెల్త్ సూపర్‌వైజర్ జీవ నరావు తెలిపారు. మంగళవారం మండలం లోని మొక్కపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో ని ప్రజలతో ఆయన మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు రాకుండా తీసుకోవాలసిన జాగ్రత్త లను వివరించారు. నీటి తొట్టెలను పరిశీలిం చి నిల్వలేకుండా చూడాలని చెప్పారు. పరిస రాలు శుభ్రంగా ఉంటే డెంగీ లాంటి వ్యాధు లు రాకుండా ఉంటాయని తెలిపారు.

ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

సత్తెనపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కు మార్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మంగళవారం పలు షాపులపై దాడులు చేసి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. 75 మైక్రాన్‌ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను విక్రయించరాదని వ్యాపారు లకు సూచించారు. ప్లాస్టిక్ కవర్లను వాడితే చట్టపరంగా జరిమానా విధిస్తామన్నారు. కా ర్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ సారధి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తే లక్ష్యంగా

మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, అక్టోబరు 21 (ఆంధ్ర జ్యోతి) : రాష్ట్ర భవిష్యత్తే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పర్యటన జరుగుతుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియాలోని వెస్ట్రన్ సిడ్నీ యూని వర్శిటీని సందర్శించి సీనియర్ ఎగ్జిక్యూటీవ్‌లు, అగ్రికల్చర్ టెక్నాలజీ, పరిశోధ కులతో భేటీ అయ్యారన్నారు. ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్‌ల ఏర్పాటుపై ఆధునిక వ్యవసాయ నైపుణ్యాల పెంపుపై చర్చించటం లోకేశ్ దూరదృష్టిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. నూతన సాంకేతికతలను వినియోగించి రైతు ల జీవిత స్థాయిని మెరుగు పరచాలనే లోకేశ్ దృష్టి వ్యవసాయ రంగానికి మార్గ దర్శకంగా నిలుస్తుందన్నారు. ప్రపంచ స్థాయి విద్య, సాంకేతిక సహకారంతో రాష్ట్ర యువతకు అవకాశాలు పెరిగి ఆంధ్రప్రదేశ్ స్మార్ట్ అగ్రిస్టేట్‌గా రూపాం తరం చెందుతుందన్నారు. లోకేశ్ పర్యటనలతో రాష్ట్రం ప్రపంచ స్థాయిలోనే ముందుండేలా అభివృద్ధి చెందటానికి బాటలు వేస్తుందన్నారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర సర్వతో ముఖా భివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు.

దీపావళి పండుగను ఎమ్మె ల్యే యరపతినేని శ్రీనివాసరావు గుంటూరులో కుటుంబ సమే తంగా జరుపుకున్నారు. ఆనంద దీపావళి ప్రతి ఇంటా వెలు గులు నింపేలా ఉండాలని ఎమ్మెల్యే యరపతినేని ఆకాం క్షించారు. కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణుల మధ్య దీపావళి పండుగను మతాబులు కాల్చి జరుపుకున్నారు. **(పిడుగురాళ్ల, ఆంధ్రజ్యోతి)**



వరికపూడిశెల పనులు వెంటనే ప్రారంభించాలి

వెల్దుర్తి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వరికపూడిశెల పనులు వెంటనే ప్రా రంభించాలని వరికపూడిశెల సాధన సమితి సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం వెల్దుర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజశేఖ ర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నిధు లు కేటాయించి పనులు ప్రారం భించాలని డిమాండ్ చేశారు. వి నతిపత్రం అందించిన వారిలో పల్నాడు శ్రీను, తూము శ్రీనివా సరావు, పున్నారెడ్డి ఉన్నారు.

ఈకేవైసీపై పర్యవేక్షణ

అచ్చంపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాదిపాడు, చల్లగరిగ, అచ్చం పేట, వేల్పూరు గ్రామాల్లో ఈకే వైసీ కార్యక్రమాన్ని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సిద్ధలింగమూర్తి మం గళవారం పర్యవేక్షించారు. ఆయ నతో పాటు సత్తెనపల్లి క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పీ వెంకటనారాయణ పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో ఉపాధి పను ల్లో పారదర్శకతను పెంచుకొనేం దుకు రెండు పూటలా ముఖ ఆ ధారిత హాజరు నిమిత్తం అన్ని గ్రామ పంచాయతీల్లో జాబ్ కార్డు లపై ఈకేవైసీని చేపట్టారు.

నేడు మండలపరిషత్ సమావేశం

నకరికల్లు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు మండలపరి షత్ సాధారణ సర్వసభ్య సమా వేశం బుధవారం ఉదయం స్థా నిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జీ కాశయ్య తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో వల్లభేశ్వర స్వామి

వైభవంగా మాస శివరాత్రి పూజలు

రొంపిచర్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పర్లలోని శ్రీగంగా పార్వతి సమేత వల్లభేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి వారికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. పార్వతీదేవి అమ్మవారికి కుంకుమ పూజలు జరిగాయి. పూజల్లో ఆలయ ధర్మకర్త మంత్రిరాజు సత్యనారాయణ పాల్గొన్నారు. పూజలను అర్చకులు చందలూరి పరమేశ్వరరావు నిర్వహించారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

నేడు మున్సిపల్ సమావేశం

వినుకొండ టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం 11.30గంటలకు సాధారణ సమవేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ షేక్ దస్తగిరి తెలిపారు. వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, అధికారు లు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.



కాలిపోతున్న చెట్టు

భారీ వృక్షానికి నిప్పు

వినుకొండ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడూ నిత్యం రద్దీగా ఉండే వినుకొండ కారంపూడి రోడ్డులో బ్రాహ్మణపల్లి సమీపంలో ఒక భారీ వృక్షానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. గత రెండు రోజులుగా వృక్షం కాలుతూ కూలిపోయేలా ఉంది. ప్రతిరోజు వందలాది వాహనాలు కారంపూడి వినుకొండ రోడ్డుపై తిరుగుతూ ఉంటాయి. వృక్షం రోడ్డు మీద పడే అవకాశం ఉంది. దీంతో తక్షణమే అధికారులు స్పందించి వృక్షాన్ని కూల్చివేయాలని వాహనదారులు కోరుతున్నారు.

కారు అద్దాలు ధ్వంసం

నర్సరావుపేట లీగల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అరండల్‌పేటలోని మద్దూరి ఎంక్లేవ్ అపార్ట్‌మెంట్‌లో పార్కుచేసి ఉన్న కారు అద్దాలను గుర్తుతెలియని యువకులు మంగళవారం తెల్లవారు జామున పగలగొట్టారు. ఈ మేరకు కారు యజమాని ఓలేటి రాజేంద్రప్రసాద్ మొదటి పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ఘనవ్యర్థాల నిర్వహణతో పంచాయతీలకు ఆదాయం : ఎంపీడీవో

శావల్యాపురం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): క్లాప్‌మిత్రలు ఇంటింటికీ సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి ఘనవ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేసినపుడే పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. అసిస్ట్ ఐటీసీ ఆధ్వర్యంలో మనవ్యర్థాల నిర్వహణ విధానంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, వీవోఏలకు మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవో యాకోబు, పీసీవో రత్నకుమార్, రిసోర్స్‌పర్సన్‌లు చిన్నబుల్లెయ్య, ఏసోబు, అనిల్‌కుమార్, ప్రదీప్, మండల కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కరాటేలో ఐడీపీఎస్ విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పల్నాడు జిల్లా స్థాయి కరాటే బెస్ట్ బెల్ట్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచి బహుమతులు సాధించినట్లు స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు తెలిపారు. స్కూలుకు చెందిన సుదీప్, పిజా, రుత్విక్, ప్రహర్ష బంగారు బతకాలు సాధించినట్లు తెలిపారు. వరణ్య శర్మ, వెండి పతకం, అక్బల్ సాదిక్ కాశ్య పతకం సాధించినట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఉత్తమ ప్రదర్శన కనబరిచి బహుమతులు సాధించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

ప్రకృతి వ్యవసాయంతో ఎంతో మేలు: డీపీఎం

రొంపిచర్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు కలుగుతుందని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి మంగళవారం తెలిపారు. వడ్లమూడివారిపాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని రైతుల్లో విస్తరించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పంటల కేంద్రం వ్యవసాయ అధికారి అరుణ, ఏఈవో కరీమూన్, వీఏఏ ప్రసన్న, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సౌజన్య, లక్ష్మి, మేరీ బేబి రాణి పాల్గొన్నారు.

29 నుంచి విగ్రహ ప్రతిష్ఠ పూజలు

నూజెండ్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తజెడ్డావారిపాలెంలో సుమారు రూ.70లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామదేవత పోలేరమ్మతల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఈ నెల 29వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి. గుడి నిర్మాణ పనులను రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు భాగావతుల రవికుమార్ పరిశీలించారు.

నేటి నుంచి సద్ది కార్యక్రమం

నాదెండ్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాదెండ్ల సమీపంలోని నందికుంట విఘ్నేశ్వరస్వామి దేవస్థానం వద్ద బుధవారం నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు మాలధారణ స్వాములకు సద్ది కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమాజం కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి రోజు సద్ది ఏర్పాటు చేస్తామన్నారు.



గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చిన్నారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, దంపతులు

ఘనంగా దీపావళి వేడుకలు

వినుకొండ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వినుకొండ పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల్లో దీపావళి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో చిన్నారులు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లను దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి వేడుకలు నిర్వహించారు. టపాసులు పేల్చి సంతోషంగా పండుగను జరుపుకున్నారు.

గురుకుల పాఠశాలలో

పట్టణంలోని కొత్తపేటలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు నివాసంలో సోమవారం దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సతీమణి లీలావతితో కలిసి జీవీ ఆంజనేయులు దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇంట్లో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటిముందు బాణసంచా కాల్చి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల వసతి గృహంలో చీఫ్ విప్ జీవీ దంపతులు చిన్నారులతో కలిసి బాణసంచాలు కాల్చి వారితో ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్: స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మానవత్వంతో దీపావళి పేరుతో సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవత్వంతో దీపావళి వంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు నరసరావుపేటలోని ఏంజెల్ చిల్డ్రన్స్ హోమ్స్‌ను సందర్శించి, చిన్నారులతో కలిసి దీపావళిని ఆనందంగా జరుపుకున్నారు. పిల్లలతో పాటలు పాడటం, డ్రాయింగ్ పోటీలు, గేమ్స్ వంటి వినోద కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వీట్స్, పండ్లు, స్టేషనరీ వారికి అందచేశారు. సుమారు రూ.10,000 విలువైన నిత్యావసరాలు, స్వీట్ ప్యాకెట్లు, పండ్లు, బాణసంచాను చిన్నారులకు అందజేశారు.



చిన్నారులకు బాణసంచా, మిఠాయిలను అందిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

అమరవీరులను స్మరించుకోవడం ప్రజలందరి కర్తవ్యం

● వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య

గంటవారిపాలెం (శావల్యాపురం) అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దేశరక్షణ కోసం ప్రాణాలను సైతం పణంగాపెట్టి పోరాడిన అమరవీరులను స్మరించుకోవడం ప్రజలందరి కర్తవ్యమని వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం శావల్యాపురం మండలం గంటవారిపాలెంలో 2004లో మావోయిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుడు యాతరసు వెంకటరవికుమార్ విగ్రహానికి రూరల్ సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐ లోకేశ్వరరావు, ఏఎస్ఐ షేక్ బాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూరల్ సీఐ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో శాంతిభద్రలకు విఘాతం కలగకుండా పటిష్ఠమైన రక్షణ కల్పించడంతో పాటు ప్రజలకు ప్రశాంతకర వాతావరణాన్ని కల్పించడంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. దేశ రక్షణ కోసం అమరవీరులు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో రైటర్ బాషా, కానిస్టేబుళ్ళు, రవికుమార్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



గంటవారిపాలెంలో అమరవీరుడు రవికుమార్‌కు నివాళులర్పిస్తున్న పోలీసులు, కేశానిపల్లిలో పోలీసు అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న రూరల్ సీఐ రామకృష్ణ ఎస్ఐ కిషోర్

● నరసరావుపేట రూరల్: మండలంలోని కేశానిపల్లి గ్రామానికి చెందిన పోలీసు అమరవీరుల విగ్రహాలకు నరసరావుపేట రూరల్ సీఐ రామకృష్ణ రూరల్ ఎస్ఐ కిషోర్ మంగళవారం సాయంత్రం పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ 2003 జనవరి 5వ తేదీన కాల్పుల్లో కేశానిపల్లి గ్రామానికి చెందిన గుంటకల సాంబశివరావు, యాదవ కోటేశ్వరరావు వీరమరణం పొందారని అన్నారు. విధినిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికి ఘనంగా నివాళులర్పిస్తున్నట్టు తెలిపారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. నరసరావుపేట రూరల్ పోలీసులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ హోంగార్డు మృతి

నరసరావుపేట లీగల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు మద్యం మత్తులో బైక్‌పై రాంగ్ రూట్లో వచ్చి డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తున్న హోంగార్డ్‌ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై హోంగార్డు మృతిచెందాడు. ఈ సంఘటన సోమవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం వద్ద జరిగింది. పట్టణంలోని ప్రకాష్ నగర్‌లోని ఇంటెలిజెన్స్ కార్యాలయంలో హోంగార్డుగా సేవలందిస్తున్న షేక్ అలీ (47) విధులు ముగించుకొని రాత్రి 10గంటల సమయంలో ప్రకాష్‌నగర్‌లోని స్వామి పాఠశాల వద్ద ఉన్న తన ఇంటికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా డీఎస్పీ కార్యాలయం వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన యువకుడు బైక్‌తో ఢీకొట్టాడు. స్థానికులు ఆలీని అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో ఆలీ మృతి చెందాడు. కాగా హోంగార్డ్ వాహనాన్ని ఢీకొట్టిన యువకుడు పిడుగురాళ్ల మండలం అంజనపురం గ్రామానికి చెందిన అల్లంశెట్టి సాయికిరణ్‌గా పోలీసు గుర్తించారు. అతని తలకు గాయమవ్వడంతో నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. హోంగార్డు అలీకి భార్య షర్మిల ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

బెంగాల్ యువకుడిపై దాడి

నరసరావుపేట లీగల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఏటీఎంలో నగదు జమచేసి వస్తుండగా ఓ పశ్చిమ బెంగాల్ యువకుడిపై కొందరు యువకులు దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వన్‌టౌన్ సీఐ ఫిరోజ్ తెలిపిన వివరాలు ప్రకారం, పశ్చిమ బెంగాల్‌కు చెందిన యువకుడు పట్టణంలో మగ్గం పనిచేస్తున్నాడు. కొంత నగదును ఇంటికి పంపించడానికి గత శనివారం పట్టణంలోని కొండలరావుపేటలోని ఎస్బీఐ ఏటీఎం వద్దకు వచ్చి నగదు జమచేసి వెళ్తుండగా వరవకట్టకు చెందిన పలువురు యువకులు అతడిని బెదిరించి దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు వరవకట్టకు చెందిన నసీం, భాష, ఫరీద్, గౌస్, మరో బాలుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఫిరోజ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

వినుకొండ టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వినుకొండ మండలం ఏనుగుపాలెం ఎస్సీ కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని శివాపురం గ్రామానికి చెందిన కంచి సుబ్రహ్మణ్యం ప్రకాశం జిల్లా అద్దంకికి ద్విచక్ర వాహనంపై భార్య ఇద్దరు చిన్న పిల్లలతో వెళ్లి వినుకొండకు వస్తుండగా ఏనుగుపాలెం ఎస్సీ కాలనీ వద్ద నాగులవరం గ్రామానికి చెందిన మంజు అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కంచి సుబ్రహ్మణ్యం తలకు, ముఖానికి తీవ్ర గాయాలు కాగా, మంజు స్వల్పంగా గాయపడ్డాడు. వినుకొండ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి ఆలయాల్లో కార్తీకమాస పూజలు

రొంపిచర్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు శివాలయాలు, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఈ నెల 22వ తేదీ నుంచి కార్తీక మాస పూజలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆలయాల్లో ఏర్పాట్లను పూర్తిచేశారు. నెల రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నవంబరు 5వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవంతో పాటు అన్నదాన కార్యక్రమాలు జరగనున్నాయి.

మూడు టింబర్ డిపోలు దగ్ధం

నరసరావుపేట లీగల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పట్టణంలోని వరవకట్టలోని మూడు టింబర్ డిపోలు మంగళవారం దగ్ధమైనట్లు వన్‌టౌన్ సీఐ ఫిరోజ్ తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించామని, మరింత సమాచారానికి ఫోరెన్సిక్ నిపుణుల పరిశీలనకు పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఐ తెలిపారు.

ఉపాధ్యాయుడికి పోగొట్టుకున్న ల్యాప్‌టాప్ అందజేత

నర్సరావుపేట లీగల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆటోలో మర్చిపోయిన ల్యాప్‌టాప్‌ను వన్‌టౌన్ పోలీసులు ఒక గంటలో పసిగట్టి తిరిగి దాన్ని ఆయనకు అప్పగించారు. బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంపోట్లవారిపాలెంకు చెందిన సాంబశివరావు దొనకొండలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. సెలవుల అనంతరం సాంబశివరావు పర్చూరు నుంచి దొనకొండకు వెళ్తూ పట్టణంలో బస్టాండ్‌లో దిగి రైల్వేస్టేషన్‌కు ఆటోలో ల్యాప్‌ట్యాప్‌ను మరిచిపోయారు. తదుపరి పసిగట్టి వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన పోలీసులు దర్యాప్తు జరిపి ఒక గంటలోనే ల్యాప్‌టాప్‌ను సాంబశివరావుకు అందజేశారు. సాంబశివరావు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పేద బ్రాహ్మణులకు బియ్యం వితరణ

వినుకొండ టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉపాధ్యాయులు సీహెచ్.రఘు ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని ఆయన ఇంటి వద్ద నాలుగు పేద బ్రాహ్మణ కుటుంబాలకు సోమవారం బియ్యం అందచేశారు. కార్యక్రమానికి సాయం అందించిన చింతలచెర్వు రఘు, సీహెచ్.సుబ్బారావు, అచ్యుత మురళీ క్రిష్ణ, ఎస్.మల్లికార్జున శాస్త్రిలను అభినందించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ పెద్దలు మాట్లాడుతూ గతంలో బ్రాహ్మణులు అపరకర్మలు చేసుకునేందుకు ప్రభుత్వచీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మక్కెన మల్లికార్జున రావులు అద్దె ప్రాతిపదికన ఎన్ఎస్పీ స్థలంను బ్రాహ్మణ సేవాసమితికి కేటాయించడం జరిగిందని, కనుక ఆ స్థలాన్ని శాశ్వత ప్రాతిపదికన బ్రాహ్మణులకు కేటాయిస్తే నిర్మాణం చేసుకుంటామని కోరారు. కార్యక్రమంలో జి.రమణారావు, సి.భద్రయ్య, బి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విజన్ 2047పై విద్యాసంస్థల డైరెక్టర్లతో ఎమ్మెల్యే భేటీ

నరసరావుపేట టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): విజన్ 2047 లక్ష్యం రాష్ట్రాన్ని సంపన్న, ఆరోగ్యవంత, సుఖవంతగా మార్చడం అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో విద్యాసంస్థల డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి విజన్ 2047 గురించి చర్చించారు. ఈ నెల 23న నరసరావుపేటలో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను ప్రచారం చేయడానికి కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనున్నారు. పదివేల మంది విద్యార్థులు పాల్గొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ప్రజలకు తెలియజేయనున్నారు. సమావేశానికి హాజరైన విద్యాసంస్థల అధినేతలు ర్యాలీకి సహకరిస్తామన్నారు.

అరవిందబాబును కలిసిన బోడెపూడి

శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యుడుగా నియమితులైన బోడేపూడి వెంకట సుబ్బారావు ఆదివారం నరసరావుపేటలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోడేపూడి వెంకట సుబ్బారావును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ హనుమంతురావు, సీనియర్ టీడీపీ నాయకుడు వాసిరెడ్డి రవి, జర్నలిస్టులు వాసిరెడ్డి రవిచంద్ర, గోనుగుంట్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థల అధినేతలతో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

పాటల పోటీల విజేతలకు బహుమతులు

వినుకొండ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కళాసాగరి, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్పీ బాలు స్మారక రాష్ట్ర స్థాయి పాటల పోటీల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పాటల పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 70మంది గాయనీ, గాయకులు తమ స్వర మాధుర్యాన్ని ప్రేక్షకులకు పంచారు. ఇటీవల దివంగతులైన ప్రజా కళాకారుడు కనకనారాయణ పేరు మీద కళావేదిక ఏర్పాటుచేసి ఆయనకు ఘన నివాళి అర్పించారు. పోటీల అనంతరం బహుమతి ప్రదానోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్‌విప్ స్థానిక శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, రోటరీ జిల్లా 3150 మాజీ గవర్నర్ శివనారాయణ, ముఖ్య అతిథులుగా బహుమతులు అందజేశారు. కళాసాగరి కార్యక్రమ సారధి ఆలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆంజనేయులు మాట్లాడుతూ జాషువా వంటి సాహితీవేత్త పుట్టిన గడ్డలో మధుర గాయకుడు ఎస్పీ బాలు స్మారకంగా ఇంత గొప్ప కార్యక్రమం జరగటం ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. సభలో నరసరావుపేటకు చెందిన సంగీత దర్శకుడు నాసర్ బాబును కళాసాగరి ఎస్పీ బాలు పురస్కారంతోను, వినుకొండకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు మాస్టారిని పాల్ హ్యారిస్ రోటరీసేవా పురస్కారంతోను ఘనంగా సత్కరించారు. ప్రథమ బహుమతి శివబాబు (విజయవాడ), ద్వితీయ బహుమతి దుర్గా ప్రసాదరావు (రాజమండ్రి), తృతీయ బహుమతిని చవల వెంకటేశ్వర్లు (చిలకలూరిపేట) ఝాన్సీ (విజయవాడ) గెలుచుకున్నారు. మరో పన్నెండు మందికి కన్సోలేషన్ బహుమతులు లభించాయి. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మూర్తి, రోటరీ అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి బాజీ, కోశాధికారి నవీన్, కళాసాగరి కార్యక్రమాల కార్యదర్శి గుత్తా గురునాథం, ఉపాధ్యక్షుడు స్వామిశ్రీనివాస్, రోటరీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, రోటరీ జిల్లా ముఖ్యుడు చిరుమామిళ్ల కోటేశ్వరరావు, మాజీ కోశాధికారి మస్తాన్, జయచంద్రపాల్, బంటు రవికుమార్, లాయర్ విజయ్, వినుకొండ విద్యావంతుల వేదిక సభ్యులు మస్తాన్, బాషా తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు

31 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు, నాదెండ్ల మండలాలకు చెందిన అర్హులైన 31మందికి రూ.18లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఇక్కడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, యడ్లపాడు టీడీపీ మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, పోపూరి వెంకయ్య, రాఘవయ్య, వెంకట రత్తయ్య, నాగేశ్వరరావు, గుర్రం స్వాములు పాల్గొన్నారు.

ఘనంగా చిరుమామిళ్ళ పాఠశాలల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రామిరెడ్డి తదితరులు

నాదెండ్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిరుమామిళ్ళ గ్రామంలోని నడికట్టు రామిరెడ్డి ఉన్నత పాఠశాల, కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డిల ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డీవైఈవో షేక్ మహబూబ్ సుభానీ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి గోల్కొండ గ్రూపు సంస్థల అధినేత నడికట్టు రామిరెడ్డి అందిస్తున్న సేవలు మరువ లేనివని అన్నారు. రామిరెడ్డి ఉన్నత పాఠశాల లో ఏడు సంవత్సరాలుగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించటంతో పాటు ఈ ఏడాది పాఠశాలకు చెందిన 11మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లను సాధించటం, పాఠశాలకు రాష్ట్ర స్థాయి అవార్డు దక్కటం గర్వించదగ్గ విషయం అన్నారు. గోల్కొండ గ్రూపు సంస్థల అధినేత నడికట్టు రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందుబాటులో ఉండాలన్నదే తన లక్ష్యమన్నారు. ఈ క్రమంలోనే పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నానన్నారు. గ్రామంలో 30పడకల ఆస్పత్రి నిర్మాణానికి తన వంతుగా రూ 5 కోట్ల విరాళాన్ని ప్రకటించానన్నారు. ఈ సందర్భంగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌ను కట్‌చేశారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణారెడ్డి, హెచ్‌ఎం కిషోర్, శ్రీనివాసరావు, సుందరరావు, కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు డాక్టర్ సిరిపురపు అప్పారావు, కొండవీడు అభివృద్ధి సంఘం అధ్యక్షుడు కల్లి శివారెడ్డి, వెంకటరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, వై.శివారెడ్డి, భవనం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఒయాసిస్ సంస్థ సభ్యులు

సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌కు టీవీ బహూకరణ

చిలకలూరిపేట, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం మురికిపూడిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర హాస్టల్‌కు స్థానిక సేవా సంస్థ ఒయాసిస్ వారు రూ.60 వేల విలువచేసే కలర్ టీవీని మంగళవారం బహూకరించారు. హాస్టల్‌కు చెందిన 105మంది విద్యార్థులకు స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు షేక్ బీబీజాన్, మున్నలూరి రవిల ఆర్థిక సాయంతో వీటిని అందచేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి పాల్గొని ఓయాసిస్ సేవలను ప్రశంసించారు. సంస్థ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కార్యదర్శి కరణం విజయలక్ష్మి, కోలా విజయలక్ష్మి, కరీమా, హాస్టల్ వార్డెన్ రాజాబాబు పాల్గొన్నారు.

కాటి కాపరి హత్యతో మాకు సంబంధం లేదు

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని స్వర్గపురి కాటికాపరిగా పనిచేస్తున్న ఎఫ్రాన్ హత్య కేసుతో వైసీపీకి ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చెప్పారు. పట్టణంలోని గుంటూరురోడ్‌లో గల వైసీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, క్రిస్టియన్ పాలేనికి చెందిన వైసీపీ నాయకుడు ఖాదర్‌కు మృతిచెందిన ఎఫ్రాన్‌కు నాలుగు రోజులముందు ఘర్షణ జరిగిన మాట వాస్తవమేనన్నారు. అయితే అది హత్యకు దారి తీసే అంత పెద్ద ఘర్షణ కాదని చెప్పారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రాజకీయ బురద చల్లేందుకే ఖాదర్‌పై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. హత్య కేసులో దోషులెవరో పోలీసులు విచారణలో తేలుతుందని, తమపై అసత్య ఆరోపణలు చేస్తే పరువునష్టం దావా వేస్తామని గోపిరెడ్డి హెచ్చరించారు.

ప్రమాదంలో ప్రైవేటు వైద్యరంగం: డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలని నరసరావుపేట పట్టణంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఏర్పాటుచేసిన ఆరోగ్యశ్రీ నిధులు విడుదల కాక ప్రైవేటు వైద్యరంగం ప్రమాదంలో పడిందన్నారు. రాష్ట్రంలో సుమారు 3000 కోట్ల మీర ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి ప్రైవేటు వైద్య రంగాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు, పావులూరి శ్రీనివాసరెడ్డి, వీరయ్య చౌదరి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

లాడ్జిల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీ

నర్సరావుపేట లీగల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు సోమవారం జిల్లావ్యాప్తంగా వివిధ లాడ్జీలు, డార్మెటరీలను పోలీసులు ఆకస్మికంగా తనఖీచేశారు. ఈ సందర్భంగా లాడ్జిల నిర్వాహకులను రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాలు పనితీరు తదితర వివరాలను ఆరా తీశారు. లాడ్జిల్లో బస చేసిన వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు.

సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● శావల్యాపురం సొసైటీ చైర్మన్ విశ్వనాథం

శావల్యాపురం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సొసైటీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులంతా సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలని శావల్యాపురం సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో టీడీపీ మండలాధ్యక్షుడు, పార్టీ నాయకులు, అధికారులతో కలసి మంగళవారం రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. విశ్వనాథం మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్ష పార్టీలు చేసే విమర్శలను రైతులెవ్వరూ పట్టించుకోవద్దన్నారు. ఇన్‌చార్జి ఎంఏవో రామారావు, సొసైటీ సీఈవో నాగప్రసాద్, కానిస్టేబుళ్ళు ఏడుకొండలు, జబ్బర్‌లాల్, టీడీపీ నేతలు గణపర్తి ఆంజనేయులు, అమృతపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.